తెలుగు దినపత్రిక

నిజం

NIJAM
VOICE OF TRUTH

చెప్పుతాం

RNI.No.TELTEL/2022/83478

ఆదివారం
నవంబర్ 29, 2026

సంపుటి: 6 | సంచిక:149

ఎడిటర్: కామళ్ల కాంతయ్య

PUBLISHED FROM : SURYAPET

పేజీలు: 4 వెల: రూ.1/-

అడ్డంకులన్నీ తొలగిస్తాం.. మా సంకల్పాన్ని ఎవరూ ఆపలేరు



దేశంలోని నారీశక్తికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి తమ ప్రభుత్వం పూర్తి కట్టుబాటుతో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలులో ఎదురయ్యే ప్రతి అడ్డంకిని తొలగిస్తామని హామీ ఇస్తూ ఆయన శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా కీలక ప్రకటన చేశారు. పార్లమెంట్, రాష్ట్రాల శాసనసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగకుండా ఏ శక్తీ అడ్డుకోలేదని తేల్చిచెప్పారు.మహిళా రిజర్వేషన్ బిల్లు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉందని ప్రధాని గుర్తుచేశారు. ఈ హక్కును సాధించడం కోసం నిరంతరం కృషి చేస్తున్న వారిలో తానూ ఒకడినని పేర్కొన్నారు.



యాసిడ్ అమ్మకాలపై పూర్తి నిషేధం

- రిటైల్‌గా యాసిడ్ అమ్మకాలపై పూర్తి నిషేధం విధించాలన్న సుప్రీంకోర్టు
- యాసిడ్ దుర్వినియోగమైతే కొనుగోలుదారులదే పూర్తి బాధ్యత అని స్పష్టీకరణ

న్యూఢిల్లీ,(నిజం చెప్పుతాం)

దేశంలో యాసిడ్ దాడులను శాశ్వతంగా నిరోధించే దిశగా సుప్రీంకోర్టు సంచలన వ్రతిపాదనలు చేసింది. ప్రైవేటు వ్యక్తులు రిటైల్‌గా యాసిడ్ అమ్మడంపై పూర్తిస్థాయిలో నిషేధం విధించాలని సూచించింది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, డోర్ డెలివరీ సర్వీసుల ద్వారా యాసిడ్ విక్రయాలను కూడా తక్షణమే నిలిపివేయాలని స్పష్టం చేసింది.



వైద్యరంగంలో సరికొత్త మైలురాయి

- ఎయిమ్స్‌లో దేశంలోనే తొలి రోబోటిక్ డీబీఎస్ సర్జరీ
- పార్కిన్సన్స్ బాధితుడికి విజయవంతంగా చికిత్స

న్యూఢిల్లీ,(నిజం చెప్పుతాం)

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) భారత వైద్యరంగంలో సరికొత్త మైలురాయిని అధిగమించింది. దేశంలోనే మొట్టమొదటి సారిగా, పార్కిన్సన్స్ వ్యాధితో బాధపడుతున్న ఓ రోగికి రోబోటిక్ ఆధారిత డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ (డీబీఎస్) శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. ఈ విషయాన్ని ఎయిమ్స్ అధికారిక వర్గాలు వెల్లడించాయి.ఈ అత్యంత సంక్లిష్టమైన వైద్య ప్రక్రియను ఇజ్రాయెల్‌కు చెందిన టెల్ అవీవ్ యూనివర్సిటీ భాగస్వామ్యంతో ఎయిమ్స్ వైద్య బృందం చేపట్టింది.



మోదీ సర్కార్‌పై ఖర్గే నిప్పులు

- డీలిమిటేషన్ బిల్లు ప్రజాస్వామ్యానికి పెను ముప్పు అన్న మల్లికార్జున ఖర్గే
- లోక్‌సభ సీట్ల సంఖ్యను 850కి పెంచడం శాశ్వత అధికారం కోసమేనని ఆరోపణ

న్యూఢిల్లీ(నిజం చెప్పుతాం)

కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న సవరించిన నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లు ప్రజాస్వామ్యానికి పెను ముప్పు అని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశంలో అధికారాన్ని శాశ్వతంగా తమ చేతుల్లోకి తీసుకునేందుకే మోదీ ప్రభుత్వం ఈ కుట్రకు తెరలేపిందని ఆరోపించారు.

డీలిమిటేషన్ బిల్లుకు బీఆర్ఎస్

సంపూర్ణ మద్దతు


- ఎక్స్ వేదికగా కీలక నిర్ణయాన్ని వెల్లడించిన కేటీఆర్
- బిల్లుకు అనుకూలంగా ఓటు వేయనున్న బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు

డీఎంకే బాటలోనే మద్దతు ప్రకటించిన తెలంగాణ ప్రధాన ప్రతిపక్షం

హైదరాబాద్,(నిజం చెప్పుతాం)



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న సవరించిన నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లుకు భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. పార్లమెంట్‌లో ఈ బిల్లుకు అనుకూలంగా తమ పార్టీకి చెందిన ముగ్గురు రాజ్యసభ సభ్యులు ఓటు వేస్తారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాలే పరమావధిగా ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.డీలిమిటేషన్ అంశంపై తమ వైఖరి ఎప్పుడూ స్పష్టంగానే ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాల పార్లమెంటరీ ప్రాతినిధ్యంలో ఎలాంటి తగ్గుదల ఉండకూడదని, తెలంగాణకు జరిగే ఏ అన్యాయాన్నీ సహించేది లేదని తేల్చిచెప్పారు. 2051 వరకు అంతర్రాష్ట్ర ప్రాతినిధ్య నిష్పత్తి మారకుండా రక్షణ కల్పించాలనేది తమ డిమాండ్ అని గుర్తుచేశారు. అన్ని రాష్ట్రాల్లో సీట్లను 50 శాతం సమానంగా పెంచాలన్న తాజా ప్రతిపాదన తమ ఆందోళనలను పరిష్కరిస్తోందని తెలిపారు.ఈ సవరించిన బిల్లు ఆమోదం పొందితే తెలంగాణ లోక్‌సభ స్థానాల సంఖ్య ప్రస్తుతమున్న 17 నుంచి ఏకంగా 26కు పెరుగుతుందని కేటీఆర్ వివరించారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేయడానికి తాము ఎప్పుడూ కట్టుబడి ఉన్నామని, దానికి నియోజకవర్గాల పునర్విభజన మార్గం సుగమం చేస్తోందని అన్నారు. కాగా, తమిళనాడులోని డీఎంకే సైతం తమ ప్రధాన డిమాండ్లను ఆమోదించినందుకుగానూ బిల్లుకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ వెనువెంటనే బీఆర్ఎస్ కూడా ఇదే బాటలో నిర్ణయం తీసుకోవడం జాతీయ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ 12ఏళ్లు ఆలస్యమైందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. మహిళా రిజర్వేషన్లను బీఆర్ఎస్ మొదటి నుంచీ సమర్థిస్తోందని చెప్పుకొచ్చారు. (శనివారం) తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళలు, బీసీలకు 33 శాతం చొప్పున రిజర్వేషన్లు ఉండాలని మాజీ సీఎం కేసీఆర్ 2014లోనే అసెంబ్లీలో తీర్మానం కూడా చేశారని ప్రస్తావించారు. రాజ్యసభలో ముగ్గురు బీఆర్ఎస్ ఎంపీలం డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం కూడా పోరాటం చేస్తామని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్‌పై తాము పోరాటం చేస్తామని అన్నారు.



గ్యాస్ సిలిండర్‌పై సబ్సిడీకి కొత్త మార్గదర్శకాలు

- మహాలక్ష్మి గ్యాస్ పథకంపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు
- గ్యాస్ సిలిండర్‌పై రూ.500 సబ్సిడీకి కొత్త మార్గదర్శకాలు విడుదల
- అర్హులైన లబ్ధిదారుల ఆధార్ వివరాల అనుసంధానానికి ఆదేశాలు జారీ
- రేషన్ కార్డు, ఆధార్, ఎల్పీజీ కనెక్షన్ వివరాలను మ్యాపింగ్ చేయించుకోవాలి

హైదరాబాద్, (నిజం చెప్పుతాం)

మహాలక్ష్మి గ్యాస్ పథకంపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. గ్యాస్ సిలిండర్‌పై రూ.500 సబ్సిడీకి కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. అర్హులైన లబ్ధిదారుల ఆధార్ వివరాల అనుసంధానానికి ఆదేశాలు జారీ చేసింది. రేషన్ కార్డు, ఆధార్, ఎల్పీజీ కనెక్షన్ వివరాలను మ్యాపింగ్ చేయించుకోవాలని స్పష్టం చేసింది. ఆధార్ నంబర్ ఉన్నవారు అథెంటికేషన్ చేయించుకోవాలని సూచించింది. ఆధార్ లేని వారికి ప్రత్యామ్నాయ గుర్తింపు పత్రాలతో వెసులుబాటు కల్పించింది. పాన్, ఓటర్ ఐడీ, రేషన్ కార్డులతోనూ గుర్తింపు ధ్రువీకరణకు అవకాశం ఇచ్చింది. వేలిముద్రలు పడకపోతే ఐరిస్, ఫేస్ అథెంటికేషన్ చేయించుకోవడానికి తెలంగాణ సర్కార్ అవకాశం ఇచ్చింది. ఇందుకోసం ఓటీపీ, క్యూఆర్ కోడ్‌ల ద్వారా కూడా ఆధార్ ధ్రువీకరణ పత్రాలతో చేయించుకోవచ్చని తెలిపింది. బయోమెట్రిక్ సమస్యలతో అర్హులకు పథకం ఆగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవచ్చని తెలిపింది. నకిలీ లబ్ధిదారులను ఏరివేసేందుకు ప్రత్యేక విధానం రూపొందించినట్లు పేర్కొంది. ప్రతి నెలా ఆయిల్ కంపెనీలకు సబ్సిడీ నిధులు ముందస్తుగా చెల్లిస్తున్నట్లు వెల్లడించింది. డీ బీటీ ద్వారా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో సబ్సిడీ జమ అవుతుందని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది.

తెలంగాణలో ఐపీఎస్ అధికారుల బదిలీలు

- హెచ్ఎండీఏ నూతన కమిషనర్‌గా ఈవీ నరసింహారెడ్డి
- నగరాభివృద్ధి శాఖ కార్యదర్శిగా సర్ఫరాజ్ అహ్మద్
- హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీగా అజిత్ రెడ్డికి బాధ్యతలు

హైదరాబాద్,నిజం చెప్పుతాం)

పాలనాపరమైన అవసరాల దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం పలువురు ఐపీఎస్, నాన్-కేడర్ అధికారులను బదిలీ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా హైదరాబాద్ మహానగర పరిధిలోని కీలక విభాగాలైన హెచ్ఎండీఏ, హైదరాబాద్ మెట్రో రైల్, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, జీహెచ్ఎంసీ పరిధిలో పలు మార్పులు చేర్పులు చేపట్టింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జీవో ఆర్టీ నెం. 1740 ద్వారా అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.రాజధాని ప్రాంతంలో మౌలిక వసతుల కల్పన, నగరాభివృద్ధి ప్రాజెక్టులు వేగవంతంగా సాగేందుకు అనుగుణంగా ప్రభుత్వం ఈ నియామకాలు చేపట్టింది.

కాంగ్రెస్ వైఖరి వల్లే కేసీఆర్ ఆమరణ దీక్ష

- 2004 ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ మాట తప్పిందన్న వినోద్ కుమార్
- నేడు కరీంనగర్ అలుగునూరు చౌరస్తా వద్ద బీఆర్ఎస్ 'దీక్షా దివస్' సభ

హైదరాబాద్,(నిజం చెప్పుతాం)



తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన కపట వైఖరి, చేసిన ద్రోహమే నాడు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడానికి ప్రధాన కారణమని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. 2004 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రత్యేక తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్, ఆ తర్వాత అధికారంలోకి రాగానే మాట తప్పిందని ఆయన విమర్శించారు.

తెలుగు రాష్ట్రాల్లో భారీగా తగ్గిన చికెన్, గుడ్ల ధరలు

- కార్తిక మాసం ఎఫెక్ట్‌తో భారీగా తగ్గిన చికెన్ ధరలు
- కిలో చికెన్‌పై దాదాపు 50 రూపాయల మేర తగ్గుదల
- మార్కెట్లో పడిపోయిన కోడిగుడ్ల విక్రయాలు, రేట్లు

హైదరాబాద్ (నిజం చెప్పుతాం)

తెలుగు రాష్ట్రాల్లో చికెన్, కోడిగుడ్ల ధరలు ఒక్కసారిగా దిగొచ్చాయి. హైదరాబాద్, విజయవాడ నగరాల్లో వీటి ధరలు భారీగా పతనమయ్యాయి. కార్తిక మాసంతో పాటు అయ్యప్ప స్వామి, శివమాల దీక్షల కాలం కావడంతో చాలామంది మాంసాహారానికి దూరంగా ఉంటున్నారు. దీంతో మార్కెట్లో నాన్‌వెజ్ వినియోగం బాగా క్షీణించింది. మరోవైపు పౌల్ట్రీ ఫారాల నుంచి మార్కెట్‌కు సరఫరా యథావిధిగా కొనసాగుతుండటంతో డిమాండ్ లేక ధరలు వేగంగా తగ్గుముఖం పట్టాయి.



డీలిమిటేషన్‌పై బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య చీకటి ఒప్పందం

- డీలిమిటేషన్ బిల్లుకు బీఆర్ఎస్ మద్దతివ్వడంపై అద్దంకి దయాకర్ ఆగ్రహం
- దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యం తగ్గించేందుకే బీజేపీ కుట్ర అని విమర్శ



హైదరాబాద్,(నిజం చెప్పుతాం)

దక్షిణ భారతదేశ రాజకీయ ప్రయోజనాలకు నష్టం కలిగించే డీలిమిటేషన్ బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు ఇవ్వడం వెనుక బీజేపీతో కుదిరిన చీకటి ఒప్పందమే కారణమని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ రెండు పార్టీల రహస్య బంధం ఈ పరిణామంతో మరోసారి బయటపడిందని ఆయన అన్నారు. తాజాగా మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యా ఖ్యలు చేశారు.

హైదరాబాద్ టీజీఐసీసీసీలో డ్రైవర్ ఉద్యోగాలు

- హైదరాబాద్‌లోని టీజీఐసీసీసీలో 6 ఎస్పీవో డ్రైవర్ పోస్టులకు నోటిఫికేషన్
- తెలంగాణకు చెందిన మాజీ సైనికులు, రిటైర్డ్ పారామిలిటరీ సిబ్బందికి అవకాశం

హైదరాబాద్,నిజం చెప్పుతాం)

హైదరాబాద్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (టీజీఐసీసీసీ), తాత్కాలిక కాంట్రాక్ట్ పద్ధతిలో ఆరు స్పెషల్ పోలీస్ ఆఫీసర్ (ఎస్పీవో-డ్రైవర్) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులకు కేవలం తెలంగాణకు చెందిన మాజీ సైనికులు, రిటైర్డ్ పారామిలిటరీ సిబ్బంది మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 26,000 గౌరవ వేతనం అందిస్తారు. ఈ నియామకాల్లో జీతంతో కూడిన సెలవులు ఉండవని, తీసుకునే ప్రతి సెలవును వేతనం లేని సెలవుగా పరిగణిస్తామని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు.



మా కలయికలో రాజకీయాలు లేవు

- జగ్గారెడ్డి నివాసానికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించిన హరీశ్ రావు
- సుమారు 21 ఏళ్ల తర్వాత తొలిసారి ఫ్యామిలీ ఫంక్షన్‌లో కలిసిన నేతలు

హైదరాబాద్ (నిజం చెప్పుతాం)



తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. సంగారెడ్డిలోని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి నివాసానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ అగ్రనేత తన్నీరు హరీశ్ రావు విచ్చేశారు. జగ్గారెడ్డి కుమారుడు భరత్ సాయిరెడ్డి, కోడలు పాలక్ పటేల్ నిర్వహించిన సత్యనారాయణ వ్రతం సందర్భంగా వారిని ఆశీర్వదించేందుకు ఆయన నేరుగా జగ్గారెడ్డి ఇంటికి వెళ్లారు.

శివ స్వాములకు అన్నదాన వితరణ ...
ఆలయ అభివృద్ధికి అండగా ఉంటాం

కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ దంపతులు

చౌటుప్పల్,నవంబర్29,(నిజం చెపుతాం):భక్తి అనేది కేవలం పూజలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాల రూపంలోనూ ప్రతిబింబించాలని చాటిచెబుతూ చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,మంజుల దంపతులు శివ స్వాములకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కార్తీక మాస పవిత్రతను చాటుతూ శివ స్వాములకు అన్నప్రసాదం అందించడం తమకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సుర్వి నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి తమ పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేస్తూ,శ్రీ మోక్షలింగేశ్వర స్వామి దేవాలయానికి భవిష్యత్తులోనూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.అంతేకాకుండా మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ని త్వరలోనే ఈ దేవాలయానికి తీసుకువచ్చి,ఆలయ అభివృద్ధికి



ఆయన ద్వారా కూడా తగిన సహాయం అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన సుర్వి నరసింహ గౌడ్,మంజుల దంపతులను భక్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి ఆదిమూలం శంకర్,వీరమల్ల దాసుగౌడ్,కుక్కల నరసింహ,బోయిని నరసింహ యాదవ్,గుగులోతు శంకర్ నాయక్,దోర్నాల గజేందర్,సింగం కృష్ణ,ముప్పిడి కృష్ణ,పున్న శివ,భీమన గొనిబాల శివ,శివ శంకర్,తదితరులు,పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకముగా కలిసిన ఆర్టీఐ మానిటరింగ్ కమిటీ సభ్యులు

జిల్లా పరిపాలన అధికారికి కృతజ్ఞతలు తెలిపిన ఆర్టీఐ మానిటరింగ్ కమిటీ సభ్యులు
డా. కొర్ర కిషన్ నాయక్



డిండి నవంబర్ 28, నిజంచెపుతాం: గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం అమలుకు కృషి చేస్తా -- డా. కొర్ర కిషన్ నాయక్ నల్గొండ జిల్లా ఆర్టీఐ మానిటరింగ్ కమిటీ సభ్యులు, రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్టివిస్ట్ సొసైటీ (ఆర్టిఐఏఎస్) రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్ తనకు కీలక బాధ్యతను అప్పగించిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఐఏఎస్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డా. కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం-- 2005 అమలులో భాగంగా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో చట్టంలోని సెక్షన్ 2(హెచ్) ప్రకారం ప్రభుత్వ సంస్థల పరిధిలోకి వచ్చే కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు స్వచ్ఛందంగా అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని వెల్లడించారు.జిల్లా కలెక్టర్ తనపై ఉంచిన నమ్మకాన్ని గౌరవిస్తూ, అప్పగించిన బాధ్యతలను చట్టపరిధిలో, నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహిస్తానని స్పష్టం చేశారు. సమాచార హక్కు చట్టం అమలుపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో చట్ట నిబంధనలు పకడ్బందీగా అమలయ్యేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.తనకు ఈ బాధ్యతను అప్పగించి ప్రజా ప్రయోజనాల కోసం పనిచేసే అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఐఏఎస్‌కు మరోసారి ప్రత్యేకంగా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఐఏఎస్ రాష్ట్ర కార్యదర్శి సుప్ప సురేందర్ పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా భరోసా

అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్

చౌటుప్పల్,నవంబర్ 29,(నిజం చెపుతాం): పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అభినందనీయమని,అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని,చౌటుప్పల్ మున్సిపల్ 19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్ అన్నారు.అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే గొప్ప నిర్ణయమని ఆయన కొనియాడారు.ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భంలో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించడం పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ,సామాన్య ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని



అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకం వివరాలు తెలుసుకొని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కొలనుపాకలో శాస్త్రవేత్తల క్షేత్రస్థాయి పర్యటన..
పంటలను పరిశీలించి రైతులకు సూచనలు

ఆలేరు,నవంబర్ 28 (నిజం చెపుతాం)
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శాస్త్రవేత్తల బృందం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించి వివిధ పంటలను పరిశీలించింది.మిశ్రమ పండ్ల తోటల్లో సాగు చేస్తున్న మామిడి,జామ,అరటి,అల్లనేరేడు పంటలతో పాటు మిరప,వంగ,బెండ,క్యారెట్,గోరుచిక్కుడు తదితర కూరగాయ పంటల పరిస్థితిని సమీక్షించింది.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి మొక్కల పెరుగుదల, పోషకాల యాజమాన్యం, పురుగులు, తెగుళ్ల ఉధృతిని పరిశీలించి తగిన సూచనలు చేశారు. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం యాదాద్రి భువనగిరి ప్రధాన శాస్త్రవేత్త, సమన్వయకర్త డాక్టర్ డి.శ్రీలత మాట్లాడుతూ మహిళా రైతులు వ్యవసాయంలో చురుకుగా పాల్గొంటూ రంగ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు.పురుగులు, తెగుళ్లను నిరంతరం పర్యవేక్షిస్తూ ఆర్థిక నష్ట పరిమితి దాటినప్పుడు మాత్రమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.మిత్ర పురుగులకు హాని కలగకుండా సమగ్ర సస్యరక్షణ (ఐ.పీ.ఎం) పద్ధతులు పాటించాలని,పురుగుమందులను సిఫారసు చేసిన మోతాదులోనే వినియోగించాలని తెలిపారు.ఏ.పీ.టి కంపసాగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ (హార్టికల్చర్) డాక్టర్ స్వాతి మాట్లాడుతూ మామిడి తోటల్లో మొక్కల ఆరోగ్యం,పెరుగుదల,పోషకాల యాజమాన్యంపై ప్రత్యేక



శ్రద్ధ వహించాలని సూచించారు.వివిధ పంటల్లో గుర్తించిన సమస్యలకు అనుగుణంగా సస్యరక్షణ మందుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రీయ సాగు పద్ధతులతో నాణ్యమైన దిగుబడులు సాధ్యమని వివరించారు.వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యానవన శాఖల సాంకేతిక సూచనలు పాటించాలని, పంటల్లో సమస్యలు గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి పరిష్కారాలు పొందాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కొలనుపాక గ్రామ సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ వెంకటేష్, ఆలేరు పీఏసీఎస్ డైరెక్టర్ వీరమల్లయ్య, నరహరి, రేణుక, శ్రీనివాస్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

వెనుక నుంచి వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టిన లారీ.. బాధితుడికి ఆసుపత్రిలో చికిత్స

చౌటుప్పల్,నవంబర్28,(నిజం చెపుతాం): చౌటుప్పల్: పట్టణంలోని సుందరయ్య కాలనీకి చెందిన అడ్డంకి తాతారావు(33)రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు.వివరాల్లోకి వెళితే.. తాతారావు దివీస్ కంపెనీలో ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు.ఈ క్రమంలో నవంబర్ 26న మధ్యాహ్నం సుమారు 2:15 గంటల సమయంలో తన గ్లామర్ మోటార్ సైకిల్ (టీఎస్ 30 బి 3228)పై పెట్రోల్ పోయించేందుకు లక్కారం



సమీపంలోని భారత్ పెట్రోల్ బంక్‌కు వెళ్తుండగా,వెనుక నుంచి వేగంగా,అజాగ్రత్తగా వచ్చిన లారీ(టిఎన్ 34 ఏజెడ్ 7791)అతని బైక్‌ను బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో తాతారావు రోడ్డుపై పడిపోవడంతో తలకు,కుడిచేతికి,కుడి తొడకు,నడుముకు,కుడి పొట్ట భాగంలో తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే స్పందించిన స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హయత్‌నగర్‌లోని నీలాద్రి ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం తాతారావు అక్కడ చికిత్స పొందుతున్నాడు.బాధితుడి భార్య అడ్డంకి వరప్రభ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చౌటుప్పల్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

మహాత్మా జ్యోతిరావు పూలే 136వ వర్ధంతి వేడుకలు..

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 28(నిజం చెపుతాం) భువనగిరి పట్టణ కేంద్రంలో మహనీయున్నీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన ఎంఆర్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ మాదిగ సామాజిక వైతాళికుడు మహాత్మారావు జ్యోతిరావు పూలే సందర్భంగా వర్ధంతికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెళ్ళ రమేష్ మాదిగ రాష్ట్ర అధికార ప్రతినిధి బైరపాక నాగరాజు మాదిగ మాట్లాడుతూ...సమాజానికి పూలే దంపతులు ఎనలేని సేవలు అందించారు.నేటితరం పూలే యువత పులి దంపతులను ఆదర్శంగా తీసుకోవాలి!జీవితాంతం విడత జాతి విముక్తి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప సామాజిక వైతాళికుడు సామాజిక ఉద్యమ నేత.మహాత్మ జ్యోతిరావు పూలే దేశంలో అనేక తరాలుగా విద్య లేని అణగారిన వర్గాలకు విద్యానందిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతూ అసమానతలేని సమ సమాజ నిర్మాణానికి పూలే దంపతులను ఎనలేని కృషి చేశారూ



నేటి యువత పూలే దంపతులను ఆదర్శంగా తీసుకోనీ వారి ఆశయాలను కొనసాగించాలి.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వంగపల్లి చిరంజీవి,మాదిగ మండల సీనియర్ నాయకులు భైరపాక యాదయ్య,మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుర్రాల వెంకటేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయులు సేవలు మరువలేనివి..

- భువనగిరి మండల విద్యాశాఖ అధికారి రంగరాజన్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 28(నిజం చెపుతాం) భువనగిరి మండల పరిధిలోని వడపర్తి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల వడపర్తి ప్రధానోపాధ్యాయులు మొక్క ఆంజనేయులు ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సన్మానోత్సవ సభ కార్యక్రమం భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి మండల విద్యాశాఖ అధికారి రంగరాజన్,ఉద్యోగ జెఏసి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి హాజరై, మాట్లాడారు.ఆంజనేయులు తన ఉపాధ్యాయ జీవితంలో ఎంతో మంది విద్యార్థులను ఆణిముత్యాలుగా తీర్చిదిద్దారని ఆయన సేవలను కొనియాడారు.తల్లితండ్రుల తర్వాత గురువే దైవమని,గురువులు చెప్పిన పాటల ద్వారానే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వడపర్తి సర్పంచ్



తోటకూరి మానస,గౌస్ నగర్ సర్పంచ్ భూషబోయిన గీత,రిటైర్డ్ ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి,మహమ్మద్ జాకీర్ బాబా,ఉపాధ్యాయ సంఘాల నాయకులు లక్ష్మీ నరసింహ రెడ్డి,ముక్కెర్ల యాదయ్య,గడసంతల మధుసూదన్,రేపాక ఉమా,పాశం కృష్ణమూర్తి,పులిచింత సుదర్శన్ రెడ్డి,చింత మహేష్,దుగ్యాల వెంకటేశ్వర్లు,సీనియర్ జర్నలిస్ట్ పాక జహంగీర్ యాదవ్,ఉపాధ్యాయులు,ఆంజనేయులు కుటుంబ సభ్యులు సిద్ధార్థ,డాక్టర్ అశోక్,బంధువులు తదితరులు పాల్గొన్నారు.

డోన్ బోస్కో హైస్కూల్‌లో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం



రామన్నపేట నవంబర్ 28 (నిజం చెపుతాం)
మండల న్యాయ సేవా కమిటీ, రామన్నపేట వారి ఆదేశాల మేరకు రామన్నపేటలోని డోన్ బోస్కో హైస్కూల్‌లో బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కులు, బాలికల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాల్య వివాహాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాలికల భద్రత, బాలల హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినప్పుడు భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని, అవసరమైనప్పుడు పోలీసులను లేదా సంబంధిత అధికారులను సంప్రదించి న్యాయ సహాయం పొందాలని విద్యార్థులకు వివరించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిట్టిబాబు, అకాడమిక్ డైరెక్టర్ పి. జనార్దన రావు, ఉపాధ్యాయులు జి. నవీన్ కుమార్, సయ్యద్ ఖదీర్, హీన, సి.హెచ్. విజయలక్ష్మి, శ్రీదేవి, హిరణ్మయి, మత్యగిరి, భవాని, వనజాత, బి. సునీత, జోజప్ప, సుమ, మాధవి, పద్మ, శ్రీలత, రేష్మ, మహాలక్ష్మి, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థుల్లో ఉత్సాహం నింపిన కృష్ణవేణి స్కూల్ స్టడీ టూర్


ఆటపాటలతో సందడి చేసిన చిన్నారులు.. ఆరోగ్యానికి, మానసిక వికాసానికి దోహదం చేసే విద్యా విహారం

నకిరేకల్ నియోజకవర్గం నవంబర్ 28 (నిజం చెపుతాం) నకిరేకల్లోని కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు స్టడీ టూర్‌లో భాగంగా నల్గొండలో పర్యటించి ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆటపాటలతో సందడి చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యతో పాటు ఆటలు, వినోద కార్యక్రమాలు కూడా పిల్లల ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇలాంటి విహారయాత్రలు పిల్లల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు, శారీరక చురుకుదనం, ఆత్మవిశ్వాసం, స్నేహభావం, కలిసిమెలిసి ఉండే గుణాలను అభివృద్ధి చేస్తాయి. నిత్యం పుస్తకాలు, తరగతి గదులకే పరిమితమయ్యే విద్యార్థులకు ఇలాంటి పర్యటనలు కొత్త అనుభూతిని అందిస్తాయి. ప్రకృతిని ఆస్వాదిస్తూ, తోటి విద్యార్థులతో ఆటలాడుతూ ఆనందంగా గడపడం వారి మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చిన్నారుల సంతోషమే లక్ష్యంగా విద్యతో పాటు ఆరోగ్యం, ఆటపాటలు, మానసిక వికాసానికి ప్రాధాన్యతనిస్తూ కృష్ణవేణి స్కూల్ నిర్వహించిన ఈ స్టడీ టూర్ స్కూల్ యజమాన్యం టీచర్స్ వర్కర్స్ విద్యార్థుల్లో ఆనందోత్సాహాలను నింపింది.



సాయి తేజస్వి జ్ఞాపకార్థం సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.10 వేల విరాళం

మోటకొండూరు: నవంబర్ 28(నిజం చెపుతాం)
మోటకొండూరు మండల కేంద్రంలో ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయడంతో పాటు నేరాల నియంత్రణకు ఏర్పాటు చేస్తున్న సీసీటీవీ కెమెరాల నిధికి స్వర్గీయ కొమ్మారెడ్డి సాయి తేజస్వి జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు రూ.10,000 (పది వేల రూపాయలు) విరాళంగా అందజేశారు.కొమ్మారెడ్డి శశిధర్ రెడ్డి,జ్యోతి రెడ్డి తమ కుమార్తె స్వర్గీయ సాయి తేజస్వి జ్ఞాపకార్థం సామాజిక





బాధ్యతగా ఈ ఆర్థిక సహాయాన్ని అందించడం అభినందనీయమని స్థానికులు,సీసీ కెమెరాల ఏర్పాటు నిర్వాహకులు ప్రశంసించారు.గ్రామ ప్రజల భద్రతకు,నేరాల నియంత్రణకు ఉ పయోగపడే సీసీ కెమెరాల ఏర్పాటుకు కుటుంబ సభ్యులు అందించిన సహకారం స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. స్వర్గీయ సాయి తేజస్వి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

పేద కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా భరోసా

అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి

చిల్లాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మేకల రమేష్



చౌటుప్పల్,నవంబర్29,(నిజం చెపుతాం):
పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అభినందనీయమని,అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని,చిల్లాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మేకల రమేష్ అన్నారు.అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే గొప్ప నిర్ణయమని ఆయన కొనియాడారు.ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భంలో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించడం పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ,సామాన్య ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకం వివరాలు తెలుసుకొని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వార్డు సమస్యలు పరిష్కరించాలి

మినీ వాటర్ ట్యాంక్, మోరీ నిర్మించి- హైమాస్ లైట్లకు మరమ్మతులు చేపట్టాలి

మున్సిపల్ కౌన్సిలర్ బర్రె పూజిత -జహాంగీర్ దృష్టికి తీసుకొచ్చారు.



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 28(నిజం చెపుతాం) భువనగిరి పట్టణంలోని 23వ వార్డు ఇందిరా నగర్‌లో నెలకొన్న స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత జహాంగీర్ మున్సిపల్ కౌన్సిల్లో అధికారులను కోరారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. పాత ట్యాంక్ స్థానంలో కొత్తది నిర్మించాలి,ఇందిరా నగర్‌లోని కోట మైసమ్మ ఆలయం ముందు ఉన్న మినీ వాటర్ ట్యాంక్ పాతబడిపోయి దెబ్బతినడంతో నీరు లీకై వృథా అవుతోందని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పాత ట్యాంక్ స్థానంలో నూతన మినీ వాటర్ ట్యాంక్ నిర్మించాలని కోరారు.అలాగే గుడ్డెంకి ఎల్లమ్మ ఇంటి ముందు ఉన్న మోరీ పైపు ట్రాక్టర్లు,ఇతర భారీ వాహనాల రాకపోకల కారణంగా పగిలిపోయిందని, దీంతో మురుగునీటి ప్రవాహానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే పాత పైపును తొలగించి నూతన మోరీ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. వెలగని హైమాస్ లైట్లకు మరమ్మతులు చేయాలి కాముని కంత వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ లైట్‌లోని మూడు లైట్లలో ఒకటి పనిచేయడం లేదని, దీంతో రాత్రివేళ ఆ ప్రాంతంలో సరైన వెలుతురు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.వెంటనే మరమ్మతులు చేపట్టి పూర్తిస్థాయిలో వెలుతురు కల్పించాలని కోరారు. దింతో పాటు తోట నారాయణ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ లైట్‌ను తాడం శ్రీధర్ ఇంటి వైపు మళ్లించాలని కోరారు.దీనివల్ల పరిసర ప్రాంతాల్లోని ఇళ్లతో పాటు రహదారిపై కూడా మెరుగైన వెలుతురు అందుతుందని వివరించారు.వార్డులోని సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి,అవసరమైన నిధులు కేటాయించి పనులను త్వరితగతిన చేపట్టాలని కౌన్సిలర్ బర్రె పూజిత-జహాంగీర్ విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పోరాటం చరిత్రాత్మకం

వాచ్యతండా ఉపసర్పంచ్ వాంకుడోతు రాజు నాయక్



సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 29 (నిజం చెపుతాం):
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ నేతగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) చేపట్టిన పోరాటం,చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని వాంకుడోతు రాజు నాయక్ అన్నారు.నవంబర్ 29 దీక్షా దివస్ సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని వాచ్య తండా ఉపసర్పంచ్ వాంకుడోతు రాజు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష ఉద్యమ చరిత్రలో కీలక మలుపుగా నిలిచిందని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలనే సంకల్పంతో కేసీఆర్ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారని గుర్తుచేశారు.ఆయన దీక్షతో తెలంగాణ ఉద్యమం మరింత ఉధృతమైందని,రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు,విద్యార్థులు,యువకులు,ఉద్యోగులు,మహిళలు ఒక్కటై ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమించారని తెలిపారు.ఎన్నో ఏళ్లుగా తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్న ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేయడంలో కేసీఆర్ నాయకత్వం,ఉద్యమకారుల త్యాగాలు,ప్రజల పోరాటం ఎంతో కీలక పాత్ర పోషించాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం వెనుక ఎంతోమంది అమరుల త్యాగాలు ఉన్నాయని,వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు.దీక్షా దివస్ అనేది కేవలం ఒక రోజును గుర్తుచేసుకునే కార్యక్రమం మాత్రమే కాదని, తెలంగాణ ఆత్మగౌరవం,స్వరాష్ట్ర కాంక్ష,ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేసే గొప్ప సందర్భమని పేర్కొన్నారు.తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమ చరిత్రను యువత తెలుసుకోవాలని,రాష్ట్ర అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని వాంకుడోతు రాజు నాయక్ అన్నారు.

ఢిల్లీ ఓబిసి మహాధర్నంలో పాల్గొన్న ఇ ఎల్ వి భాస్కర్

2027 జనగణనలో ప్రత్యేక ఓబీసీ కాలమ్ ఏర్పాటు చేయాలి

ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో ఓబీసీ మహాధర్నా డిమాండ్



సంస్థాన్ నారాయణపురం, నవంబర్29,(నిజం చెపుతాం):
దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీ హక్కుల సాధన కోసం శనివారం న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో చలో ఢిల్లీ పేరుతో భారీ ఓబీసీ మహాధర్నా నిర్వహించబడింది.తెలంగాణ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం నుండి ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులు యువత,మహిళలు,బీసీ సంఘాల నాయకులు ఈ మహా ధర్నాలో పాల్గొన్నారు.సందర్భంగా ఇ.ఎల్.వి. భాస్కర్ మాట్లాడుతూ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీల న్యాయమైన హక్కుల సాధన కోసం సమగ్ర కులగణన అత్యంత అవసరమని పేర్కొన్నారు.2027 జనగణనలో ప్రత్యేక ఓబీసీ కాలమ్‌తో పాటు ప్రతి కులానికి ప్రత్యేక కోడ్ కేటాయించడం ద్వారానే అసలైన లెక్కలు బయటకు వస్తాయని ఆయన స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే సానుకూలంగా స్పందించి,ఓబీసీల చిరకాల వాంఛను నెరవేర్చకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ మహాధర్నాకు దేశవ్యాప్తంగా ఉన్న 60కి పైగా బీసీ సంఘాల వేలాది మంది ప్రతినిధులు పలు రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాల నేతలు సంఘీభావం తెలిపారు.స్వరాజ్ ఇండియా నేత యోగేంద్ర యాదవ్,మహారాష్ట్ర కాంగ్రెస్ నేత విజయ్ వడెట్టివార్,ఆర్జేడీ ఎంపీ సంజయ్ యాదవ్,ఐఎన్ఎల్‌డీ నేత అభయ్ చౌతాలా సహా పలువురు నేతలు ఈ ఉద్యమానికి మద్దతుగా నిలిచి ప్రసంగించారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఓబీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నేతలు విజ్ఞప్తి చేశారు.

మున్సిపల్ చైర్మన్ శేషారావుకి మోడరన్ ఫౌండేషన్ ప్రజామిత్ర పురస్కారం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్..
జిల్లా బ్యూరో.. నవంబర్, 28..
నిజం చెపుతాం న్యూస్..రామచంద్రపురం మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన మేడిశెట్టి శేషారావుకి మోడరన్ ఫౌండేషన్ తరపున ప్రతిష్టాత్మక ప్రజామిత్ర అవార్డును విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయిన్ జి.వి. రావు ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ శేషారావును అధినేత జి. వి. రావు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు,అకాడమిక్ డైరెక్టర్లు కె. సాయిరాం చౌదరి,ఎ. రమాదేవి,హైస్కూల్ హెడ్మాస్టర్ ఎం. చిట్టిబాబు, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సి.హెచ్. రాజేష్ ఆత్మీయంగా సత్కరించారు.మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో అత్యంత వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టెన్త్ క్లాస్ విద్యార్థులకు మోడరన్ విద్యాసంస్థలు అందజేయనున్న బిట్ బ్యాంక్ ను చైర్మన్ శేషారావు ఆవిష్కరించారు.అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావు మాట్లాడుతూ... శేషారావుకి మోడరన్ విద్యాసంస్థలతో సుదీర్ఘకాలంగా ఆత్మీయ అనుబంధం ఉన్న విషయాన్ని గుర్తు చేసారు. గతంలో మోడరన్ విద్యాసంస్థలలో శేషారావు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించిన సందర్భాన్ని రావు జ్ఞప్తికి తెచ్చుకున్నారు. అనంతరం అవార్డు గ్రహీత చైర్మన్ శేషారావు మాట్లాడుతూ.... తన ప్రస్థానాన్ని అప్పట్లో ఒక ఉపాధ్యాయుడిగా మోడరన్ విద్యాసంస్థల్లో ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. మోడరన్ విద్యాసంస్థల క్రమశిక్షణతో తాను ఈ స్థాయికి చేరానని ఆయన స్పష్టం చేశారు. తాను విధులు నిర్వహించిన మోడరన్ సంస్థల నుండి ప్రతిష్టాత్మక పురస్కారం అందుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. పట్టణ సమగ్ర అభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మోడరన్ విద్యాసంస్థల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశం



వేములవాడ నవంబర్ 28 (నిజంచెపుతాం)ఈ సందర్భంగా స్థానిక పద్మశాలి భవన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ దక్షిణ కాశిగా పేరుగాంచిన రాజన్న ఆలయానికి ఎంతో విశిష్ట కలిగిన కోడెమొక్కు ద్వారా కోట్ల రూపాయల ఆదాయం వచ్చిన ఆలయ అధికారులు ప్రభుత్వం కోడెల సంరక్షణకు సరైన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు మొన్నటికి మొన్న మూడు కోడలు చనిపోయినవి అని మీడియా ఛానల్లో చూసాము గత సంవత్సరం కూడా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడితే ముఖ్య మంత్రి ఎమ్మెల్యే గారు 30 ఏకరాల భూమి కేటాయిస్తున్నామని ప్రగడ బాలు పలికారు మీడియా ముఖంగా చెప్పారు కానీ ఆచరణలో మాత్రం ఎక్కడ కనిపించడం లేదు అని మండిపడ్డారు మూడు రోజుల్లో సరైన అధికారులను నియమించి పూర్తి స్థాయి వెటర్నరీ డాక్టర్సమక్షంలో కోడల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ధర్నాకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు కౌన్సిలర్ ముత్యం మాట్లాడుతూ ఆలయ అధికారులకు ఆదాయం మీద ఉన్న శ్రద్ధ కోడల సంరక్షణపై లేదని అన్నారు బీదల ఆరాధ్య దైవం రాజన్న కోడలు వెంటనే సరైన సంరక్షణ చర్యలు చేపట్టని యెడల పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రేగుల శ్రీకాంత్ కౌన్సిలర్ వంగల శీను నాయకులు మామిళ్ల లక్ష్మీరాజం బోనాల శివ జవ్వాజి శేఖర్ బిల్లాకృష్ణ గుడిసె మనోజ్ మల్లేశం యాదవ్ అన్నం నరసయ్య తదితరులు పాల్గొన్నారు

కొండగట్టు అంజన్నకు వేములవాడ రాజన్న దేవస్థానం తరఫున పట్టువస్త్రాల సమర్పణ



వేములవాడ నవంబర్ 28 (నిజంచెపుతాం)జగిత్యాల/వేములవాడ: 60 సంవత్సరాలకు ఒకసారి జరిగే అరుదైన 'చందనోత్సవం (చందనం తొలగింపు) – మహా సంప్రోక్షణ' మహోత్సవం మరియు నిజరూప దర్శనం సందర్భంగా, జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి (కొండగట్టు) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం తరఫున శనివారం ఘనంగా పట్టు వస్త్రాలు సమర్పించారు.
దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీ హనుమంతరావు గారి ఆదేశాల మేరకు, తెలంగాణలోని ప్రముఖ ఆలయాల నుండి మంగళవారం మరియు శనివారం రోజులలో కొండగట్టు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించాలని సూచించారు. ఇందులో భాగంగా వేములవాడ ఆలయ ఈవో (జూ) శ్రీమతి ఎల్. రమాదేవి గారు కుటుంబ సమేతంగా కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి పట్టు వస్త్రాలను అందజేశారు.
దర్శనానంతరం ఆలయ మండపంలో కొండగట్టు అర్చకులు, వేద పండితులు వేములవాడ ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి గారికి స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదాన్ని అందించి ఆశీర్వదించారు. అదేవిధంగా వేములవాడ నుండి విచ్చేసిన ఆలయ అర్చకులు, వేద పండితులు కొండగట్టు ఆలయ ఈవో శ్రీ అంజనా రెడ్డి గారికి రాజన్న స్వామివారి శేష వస్త్రం, ప్రసాదాన్ని అందజేశారు.
కార్యక్రమంలో పాల్గొన్న వారు:
ఈ కార్యక్రమంలో వేములవాడ ఆలయ , పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఓన్నారం భాస్కర్,పీఆర్వో పెరుక శ్రీనివాస్, ఆలయ అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు. కొండగట్టు ఆలయం తరఫున ఏఈవో (జూ) హరినాథ్, పర్యవేక్షకులు సునీల్, సీనియర్ అసిస్టెంట్ అశోక్, ఆలయ అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



తాజ్ హోటల్ ముందర ఉన్న బండు పార్కును పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

వేములవాడ నవంబర్ 28 (నిజంచెపుతాం)ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు గారు మాట్లాడుతూ ఇటీవలే షార్ట్ సర్క్యూట్ కారణంగా పార్కులో కొంత గడ్డి కాలిపోయిందని అలాగే కాలిపోయిన గడ్డితో పాటు ఎండిపోయిన గడ్డి పిచ్చి మొక్కలు తొలగించి పార్కును పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు పార్కులో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని, పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా పార్కును ఉంచాలని సిబ్బందికి సూచించారు పట్టణ ప్రజలకు ఆహ్లాదం,ఆరోగ్యం అందించే పార్కుల నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని పార్కులో చెట్లు మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు నీరు పోస్తూ వాటిని సంరక్షించాలని పార్క్ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే 137 వ వర్ధంతి

కురవి.నవంబర్ 28నిజం న్యూస్
స్థానిక జడ్పీహెచ్ఎస్ కురవి హై స్కూల్ యందు, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కురవి మండలం బాధ్యులు గోధుమ మేడమ్ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే 137వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల ఆవిష్కరణ చేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కురవి మండల విద్యాధికారి బానోత్ బాలాజీ నాయక్, గౌరవ అతిథిగా జడ్.పి.హెచ్.ఎస్ కురవి స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ముత్యాల శ్రీధర్, విశిష్ట అతిథులుగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు భూక్య రామోజీ నాయక్, రాష్ట్ర కార్యదర్శి బానోత్ బాలాజీ నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాగంటి ప్రభాకర్ విచ్చేసి సంయుక్తంగా మాట్లాడుతూ మహిళ విద్యాభివృద్ధికి మార్గదర్శి, సమాజంలోని కులపరమైన వివక్షను రూపుమాపడానికి



తన జీవితాన్ని ధారపోసిన గొప్ప మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని పేర్కొంటూ ఘనంగా నివాళులు అర్పించినారు.
ఈ కార్యక్రమంలో ఎస్సీ ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు కోడెం రజిత నాయకులు రవికిరణ్, నరేష్, విజయలక్ష్మి మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల యొక్క సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి ఇందిరమ్మ బీమా

-అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలి..

-సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్.

బయ్యారం:నవంబర్. 28.
(నిజం చెపుతాం)
ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని హమాలి కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలని గంధంపల్లి--కొత్తపేట గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం గ్రామంలో హమాలి కార్మికులకు బీమా పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీమా ప్రాముఖ్యతను, కుటుంబానికి కలిగే ఆర్థిక భరోసాను వివరించారు. కష్టజీవుల కుటుంబాలకు ఆపద



సమయంలో ప్రభుత్వం అండగా నిలిచేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హత కల్గిన ప్రతి కుటుంబం తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలక కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ.

బయ్యారం:నవంబర్. 28.
(నిజం చెపుతాం)
మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా బయ్యారం మండల కేంద్రంలోని జగ్గుతండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పూలే దంపతుల విగ్రహాలకు గ్రామ సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ, ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కులవివక్ష, మూఢనమ్మకాలు, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే పోరాడారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, బాలికల విద్య, వితంతువుల పునర్వివాహం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.పూలే ఆశయా సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు



సభ్యులు కండ్రాతి యాకేష్, బానోతు స్వాతి, నాయకులు నాగేందర్, సునీల్, సతీష్, లోకేష్ స్వామి, వెంకటేష్, ఆనంద్, వెంకన్న, యాకేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల పెంపునకు కాంప్లెక్స్ సమావేశాలు

నోడల్ అధికారి గాయపులింగ రెడ్డి

పర్వతగిరి, నిజం న్యూస్
శనివారం రోజున మండలంలోని కొంకపాక మరియు ఏనుగల్లు పాఠశాలల కాంప్లెక్స్ సమావేశాలను అకాడమిక్ పానెల్ ఇన్స్పెక్షన్ నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి సందర్శించారు. అనంతరం గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ కాంప్లెక్స్ సమావేశాలు ఉపాధ్యాయుల బోధనా మెళకువలను మెరుగుపరచుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని, విద్యా ప్రమాణాల పెంపుదలలో కాంప్లెక్స్ సమావేశాలు కీలకంగా వ్యవహరిస్తాయని అన్నారు. టీం సభ్యుడు చక్రవర్తుల నాగార్జున మాట్లాడుతూ పరీక్ష ఆవశ్యకతను



వివరించారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమాలలో టీం సభ్యులు కె. ఆనందమోహన్, డాక్టర్ మడత భాస్కర్, మంద రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులు వరి సాగు తగ్గించి ఆరుతడి పంటలను వేయాలి

కురవి. నవంబర్ 28
నిజం న్యూస్
కరువు ప్రభావిత మండలాలలో రైతుల రుణాలు రీ షెడ్యూల్ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినది అనిహత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు.
రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు బ్యాంక్ అధికారులతో కూడిన ప్రత్యేక రైతు నేస్తం కార్యక్రమాన్ని అధికారులతో కలిసి కురవి రైతు వేదికలో వీడియో వీక్షించిన సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కురవు ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయిన నేపథ్యంలో వారిని ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకర్లతో చర్చించి మార్గదర్శకాలను తయారు చేశారని తీవ్ర కరువు ప్రాంతాలలో సంవత్సర కాలం మారిటోరియం,
తీసుకున్న రుణాన్ని ఐదు దఫాలుగా చెల్లించే వెసులుబాటును,మోస్తారు కరువు ప్రభావిత ప్రాంతాలలో ఒక సంవత్సరం పాటు బ్యాంకు రుణాలపై మారిటోరియం విధిస్తూ, తీసుకున్న రుణాన్ని మూడు



వాయిదాలలో మూడు సంవత్సరాలోపు తీర్చాలని, ఈరబి సీజనకు కావలసిన కొత్త రుణాన్ని మంజూరు చేయాలని నిర్ణయించినట్లు, 1ఏప్రిల్ 2026 నుండి 30సెప్టెంబర్ 26 వరకు రుణాలు తీసుకున్న రైతులు మాత్రమేహాజరుకావాలని, బలవంతపు ఋణ వసూలు ఉండదని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు.హాజరైతులు విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లను బిగించుకోవడం వల్ల విద్యుత్ ఆదా, మోటర్లు తరచూ కాలిపోవడం ఉండదని, అదేవిధంగా యాసంగిలో ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండటం వలన వరి సాగు సాధ్యమైనంత తక్కువ చేసి,తక్కువ నీటితోహాజరుపండే జొన్న, పప్పు, నూనె ధాన్యాల ఆరుతడి పంటలను యాసంగిలో సాగు చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, ఏ ఈ ఓ లు రవివర్మ, రజనీకాంత్, రమ్య మరియు రైతులు పాల్గొన్నారు.

తిరుప్పరంకుండ్రం కొండపై రాతి స్తంభంపై వెలిగిన కార్తీక దీపం

-హర్షం వ్యక్తం చేసిన తుమ్మల.

బయ్యారం:నవంబర్. 28.
(నిజం చెపుతాం)
తమిళనాడు రాష్ట్రంలోని మధురై జిల్లా తిరుప్పరంకుండ్రం కొండపై కార్తీక దీపం వెలిగించే అంశంలో దాదాపు 160 ఏళ్లుగా కొనసాగుతున్న వివాదానికి సుప్రీంకోర్టు ఆదేశాలతో కీలక మలుపు లభించింది. కొండపై ఉన్న పురాతన రాతి స్తంభం వద్ద కార్తీక దీపాన్ని వెలిగించడంతో ఈ అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది.
1862, 1912 సంవత్సరాల్లో దీపం వెలిగించేందుకు ప్రయత్నాలు జరిగినప్పటికీ, సమీపంలోని దర్గా నుంచి అభ్యంతరాలు వ్యక్తం కావడంతో వివాదం కొనసాగింది. 1920 నుంచి ఈ అంశంపై న్యాయపోరాటం సాగుతూ వచ్చింది. తాజాగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాతి స్తంభంపై దీపం వెలిగించడం పట్ల భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా బీజేపీ ఫైనాన్స్ సెల్ కన్వీనర్ తుమ్మల శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు.

ఇందిరమ్మ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

--సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ.

బయ్యారం:నవంబర్. 28.
(నిజం చెపుతాం)
బయ్యారం మండలం జగ్గుతండా గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ మాట్లాడుతూ కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణించినప్పుడు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీమా నమోదు కార్యక్రమంలో పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.పథకానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం గ్రామపంచాయతీ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి, వార్డు సభ్యులు కండ్రాతి యాకేష్, నాయకులు తునికిపాటి నాగేందర్, యెలుగేటి సునీల్, కాసం లోకేష్ స్వామి,



పంజాల వెంకటేష్, ముద్దంగుల ఆనంద్, మందనపు వెంకన్న, ఫజల్ పాషా, సిద్దు, లలిత, వేముల యాకేష్, సైదమ్మ, గ్రామ కార్యదర్శి, సిబ్బంది పార్వతి, వెంకన్నతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వేపై అవగాహన సదస్సు లో పాల్గొన్న తహసిల్దార్ వెంకటస్వామి

పర్వతగిరి, నిజం న్యూస్
రైతుల భూములకు సంబంధించిన రీ సర్వేపై అవగాహన కల్పించేందుకు చౌటపల్లి గ్రామంలోని రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భూముల రీ సర్వే ప్రక్రియ, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భూ రికార్డుల వివరాలపై రైతులకు సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు. రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలను అధికారులకు అందించి, రీ సర్వే ప్రక్రియకు సహకరించాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో చౌటపల్లి గ్రామ సర్పంచ్ మట్టపల్లి వెంకటేశ్వరరావు, హత్య తండా సర్పంచ్ బాదావత్ కిషన్, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

వివాహేతర సంబంధం నేపథ్యంలో భర్త హత్య కేసు ఛేదన -- ఇద్దరు నిందితుల అరెస్ట్

వెంకటాపురం పోలీసుల ఛేదన

వాజేడు, నవంబర్ 28(నిజం చెపుతాం)
ములుగు జిల్లా వెంకటాపురం మండలం బీసీ మర్రి గూడెం డబుల్ బెడ్రూమ్ లనీలో జరిగిన పూనెం నాగరాజు అనుమానాస్పద మృతి కేసును వెంకటాపురం పోలీసులు ఛేదించారు. వివాహేతర సంబంధం నేపథ్యంలో భర్తను హత్య చేసిన ఘటనకు సంబంధించి ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.
ఈ కేసులో మృతుడి భార్యతో పాటు, బెస్తగూడెం గ్రామానికి చెందిన మరో వ్యక్తి ప్రమేయం ఉన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. నిందితులను అదుపులోకి తీసుకొని విచారించిన పోలీసులు, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు.
ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ వివాహేతర సంబంధాలు,



కుటుంబ కలహాలు, వ్యక్తిగత విభేదాల కారణంగా నేరాలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా సమస్యలను చట్టపరమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని సూచించారు.
వెంకటాపురం పోలీసులు -- ప్రజల రక్షణే మా లక్ష్యం.

కుక్క కోతి వింత స్నేహం

కురవి. నవంబర్ 28 నిజం న్యూస్
కురవి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆఫీస్ దగ్గర కుక్క మీద ఎక్కిన కోతి.
వింతగా చూస్తున్న ప్రజలు. సాధారణంగా కోతిని చూస్తే కుక్క మొరుగుతుంది, తరుముతుంది. కోతులు కూడా కుక్కను చూస్తే దూరంగా పరిగెత్తడం జరుగుతుంది.
అలా కాకుండా స్నేహభావంగా ఇలా కుక్క వీపుపై కోతి ఎక్కడం ఆశ్చర్యంగా ఉంది. జాతి వైరం మరచి ఇలా కుక్క కోతి స్నేహంగా ఉండడం చూసి ప్రజలు వింతగా ఉంది అని చర్చించుకుంటున్నారు. ఇలా రెండు గంటలపాటు రోడ్డుమీద అటు ఇటు తిరుగుతూ చూపరులను ఆకట్టుకున్నాయి.



ఘనంగా జ్యోతిరావు పూలే 136 వర్ధంతి

వరంగల్ నవంబరు 28 నిజం న్యూస్ ఖిలా వరంగల్ మండల కేంద్రంలో రంగశాయపేట జంక్షన్ యందు బీసీల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే గారి 136 వ వర్ధంతి కార్యక్రమాన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి జ్యోతిరావు పూలే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు కేడల ప్రసాద్ అధ్యక్షతగా వహించగా అతిథులుగా విచ్చేసినటువంటి ఉద్యమ నేత& కేయు జాక్ చైర్మన్ కత్తెరపల్లి దామోదర్, బీసీ నాయకులు గుండు పూర్ణచందర్ పూలే గారి విగ్రహానికి పూలమాలను సమర్పించిన అనంతరం వారూ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గారి ఆశయా సాధనలో ఎస్సీ ఎస్టీ బీసీ, లు ఐక్యంగా మనం ఎంతో మనకశీత మన హక్కుల సాధనకై మన వాటాను మనకు దక్కె విధంగా పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తరగల ప్రసాద్, మైదం సంజీవ, చాపర్తి కుమారస్వామి, యాడాల జగపతి, కేడల విజయ్, వంగపురి సదానందం,కోలా గోపాల్, ఐత నగేష్, రంగరాజు రవికాంత్, కత్తెరపల్లి వేణు, పాలకుర్తి సుమన్, బక్కి వంశీ,నళిగంటి చంద్రమొగిలి, యం.డి వలీ, ముసుకుంట్ల యాకయ్య, ఐత ప్రభాకర్, కలకోట్ల కుమారస్వామి, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. అనంతరం పండ్ల పంపిణీ చేయడం జరిగింది



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

కేజీబీ బియ్యం బస్తాల అక్రమాలపై చర్యలు లేవా..!

ఎస్ ఓ అకౌంటెంట్ లకు అక్రమాలపై ప్రోత్సాహమా!?

విచారణ జరిగి 15 రోజుల కావస్తున్నా చర్యలు శూన్యం వెనుక కారణం.!

జిల్లా కలెక్టర్ ఎందుకు స్పందించడం లేదు.?

సాక్షాలతో దొరికిన నేటికీ చర్యలు తీసుకోకపోవడం పై అనుమానాలు..!?

జిల్లా కలెక్టర్ గారికి నివేదిక అందించడం జరిగింది. డి ఈ ఓ.





మహాదేవపూర్, భూపాలపల్లి: నవంబర్ 28(నిజం న్యూస్) కేజీబీ విద్యాలయ విద్యార్థుల కు అందించవలసిన బియ్యం బస్తాల పక్కదారి వ్యవహారం జరిగి సుమారు 15 రోజుల వరకు అవుతున్న క్రమంలో, చర్యలకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలు రాకపోవడం, మండలంలో చర్చనీయా అంశంగా మారి, అనేక అనుమానాలకు దారితీస్తుంది, బస్తాలు పక్క దారి పట్టించడం జరిగిందని డ్రైవర్ ఎస్ ఓ ,అకౌంటెంట్ ఆదేశాలతో అలాగే అకౌంటెంట్ తో పాటు మరో మహిళ ఉద్యోగి సాక్షిగా బస్తాలను దింపడం జరిగిందని, తన వాంగ్మూలంలో స్పష్టంగా చెప్పడం రెవెన్యూ సివిల్ సప్లై శాఖ, కేసు నమోదు చేసినప్పటికీ, అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు తలెత్తక తప్పడం లేదు.

ఎస్ ఓ,అకౌంటెంట్ లకు అక్రమాలపై ప్రోత్సాహమా!?

గత 17వ తేదీ కస్తూరిబా విద్యాలయానికి సంబంధించిన వియం బస్తాలు వీరి ప్రాంతంలో పక్కదారి పట్టించుటకు సిద్ధం చేసి ఉన్న బస్తాల గోల్మాల్ వ్యవహారం. సాక్షాలతో తెరపైకి వచ్చి జిల్లా వ్యాప్తంగా చర్చనీయ అంశంగా మారిన విషయం తెలిసింది. కానీ ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంతో, అధికారుల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడుతుందని, ఎస్ ఓ అకౌంటెంట్ లపై చర్యకు బదులు అధికార యంత్రాంగం వారికి మరిన్ని అక్రమాలకు ప్రోత్సహిస్తుందా చర్యలు తీసుకోకుండా వదిలిపెట్టడం అలాగే అనిపిస్తుందని అంటున్నారు ప్రజలు. సాక్షాలతో దొరికినా కూడా చర్యలు తీసుకోకపోవడంపై ఇలాంటి అనుమానాలు కాకుండా, అధికార యంత్రాంగం పై కూడా ప్రశ్నించేలా చేస్తుంది.

విచారణ జరిగి 15 రోజుల కావస్తున్నా చర్యలు శూన్యం వెనుక కారణం.!

సంఘటన జరిగి 12 రోజులు అవుతుంది, అధికారులు విచారణ కూడా చేశారు, పంచర్ కట్టు కథ విచారణకు ముందే ప్రచురించడం జరిగింది, వాస్తవం అనేది, సాక్షాలతో వాంగ్మూలాలు రెవెన్యూ మరియు సివిల్ సప్లై, రికార్డు లేదని, ఎస్ ఓ అకౌంటెంట్ చెబితేనే బస్తాలు దింపడం జరిగింది, డ్రైవర్ వాంగ్మూలం, అంతా సాక్షాలతో ఉన్నప్పటికీ విచారణ ద్వేదిక స్పష్టంగా, ఎస్ ఓ అకౌంటెంట్ బియ్యం బస్తాలు బయట అమ్ముకొనుటకు ప్రయత్నించడం జరిగిందని స్పష్టంగా అర్థమవుతుంది, ఈ సాక్ష్యం విచారణకు సరిపోదేమో, చర్యలకు ఆదేశించకపోవడం వెనుక దాగి ఉన్న రహస్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు మండల మరియు జిల్లా వాసులు.

జిల్లా కలెక్టర్ ఎందుకు స్పందించడం లేదు.?

విద్యావ్యవస్థలో అవినీతిని ఉపేక్షించని కలెక్టర్ కేజీబీ విద్యాలయ బియ్యం బస్తాల గోల్మాల్ వ్యవహారం పై జిల్లా కలెక్టర్ స్పందించకపోవడంతో ప్రజల్లో నిరాశ కలిగించేలా చేసింది అని చెప్పుకుంటున్నారు మండల వాసులు, ఈ వివారం జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లిందా, ఒకవేళ వాస్తవ నివేదిక జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్తే ఇప్పటికీ గౌరవ కలెక్టర్ తక్షణ చర్యలకు ఆదేశాలు జారీ చేస్తూ ఉండేదని వాస్తవాలు కలెక్టర్ దృష్టికి వెళ్లకపోవడంతో జాప్యం జరుగుతుందని అంటున్నారు ప్రజలు.

సాక్షాలతో దొరికిన నేటికీ చర్యలు తీసుకోకపోవడం పై అనుమానాలు..!?

ఇక కేజీబీ విద్యాలయ బియ్యం బస్తాల గోల్మాల్ వ్యవహారంలో, కిందిస్థాయి అధికారుల నుండి పై అధికారుల వరకు విచారణ పేరుతో కాలయాపన చేసి, సంచలనంగా మారిన బియ్యం గోల్మాల్ వ్యవహారాన్ని, పక్కదారి పట్టించుటకు ప్రయత్నంలో భాగంగా విచారణ పేరుతో జాప్యం చేయడం జరుగుతుంది అని మండలమంతా జోరుగా చర్చ సాగుతుంది. గోల్మాల్ వ్యవహారం బస్తాలు అక్రమ రవాణాకు సిద్ధంగా ఉండి లభ్యమైనప్పటినుండి, రెవెన్యూ సివిల్ సప్లై విచారణ డ్రైవర్ వాంగ్మూలం అన్ని సాక్షాలతో ఎస్ ఓ అకౌంటెంట్ బస్తాలు విక్రయానికి సిద్ధం చేసినట్లు స్పష్టంగా సాక్షాలు ఉన్నప్పటికీ చర్యలకు ఆదేశించకపోవడంతో అధికార యంత్రాంగం కుమ్మక్క కావడం జరిగింది అనే చర్చ మాత్రం మండల ప్రజల్లో ప్రతి నోట ఇదే మాట, గత కొన్ని రోజులుగా సాగడం విశేషం.

జిల్లా కలెక్టర్ గారికి నివేదిక అందించడం జరిగింది. డి ఈ ఓ.

కస్తూరిబా విద్యాలయ బియ్యం బస్తాల గోల్మాల్ వ్యవహారంపై చర్యలకు ఆదేశించడంలో జాప్యం, విచారణకు సంబంధించి వివరాలను జిల్లా విద్యా అధికారి కి "నిజం న్యూస్ "వివరణ కోరగా ఘటనకు సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టడం జరిగిందని, విచారణకు సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టర్ గారికి సమర్పించడం జరిగిందని, తదుపరి చర్యలు గౌరవ జిల్లా కలెక్టర్ గారి నిర్ణయం మేరకు ముందుకు వెళ్లడం జరుగుతుందని విద్యా అధికారి లలిత అన్నారు.

వార్డ్ మెంబర్ కు పరామర్శించిన సర్పంచ్



మహాదేవపూర్ భూపాలపల్లి నవంబర్ 28 (నిజం న్యూస్) మండల కేంద్రంలోని ఒకటవ వార్డు సభ్యుడు నల్లబుగ్గ సమయ్య ప్రమాదానికి గురి కావడంతో సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ పాలకవర్గం వార్డ్ సభ్యుని పరామర్శించడం జరిగింది. వార్డ్ సభ్యుడు నల్లబుగ్గ సమ్మయ్య ద్విచక్ర వాహనం నుండి ప్రమాదానికి గురై కాలు ఫ్యాక్చర్ కావడంతో సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది.

తొర్రూరును నియోజకవర్గంగా ప్రకటించాలి

సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్



మహబూబాబాద్ తొర్రూరు నవంబర్ 28 (నిజం చెపుతాం)

మహబూబాబాద్ జిల్లాలో కీలక పట్టణంగా, వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా గుర్తింపు పొందిన తొర్రూరును ప్రత్యేక నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలని సేవాలాల్ సేన తొర్రూరు మండల అధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్

ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియలో భాగంగా కొత్త నియోజకవర్గాల ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తున్న నేపథ్యంలో తొర్రూరుకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని ఆయన కోరారు.

తొర్రూరు పట్టణంతో పాటు చుట్టుపక్కల ఉన్న అనేక గ్రామాలకు ఇది ప్రధాన వాణిజ్య, విద్యా, వైద్య, రవాణా కేంద్రంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. రోజురోజుకూ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో పట్టణ పరిధి విస్తరిస్తోందని, పరిసర గ్రామాల ప్రజలు వివిధ అవసరాల కోసం తొర్రూరుపైనే ఆధారపడుతున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో తొర్రూరును ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు పాలనాపరమైన సౌలభ్యం కలగడంతో పాటు అభివృద్ధికి మరింత అవకాశాలు ఏర్పడతాయని అభిప్రాయపడ్డారు.

ప్రస్తుతం నియోజకవర్గ కేంద్రాలకు వెళ్లేందుకు మారుమూల గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తొర్రూరును నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేస్తే ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాప్రతినిధులు మరింత చేరువయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. అంతేకాకుండా విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. తొర్రూరును నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేసేలా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి, సాధన కోసం సమష్టిగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.

వరంగల్‌కు చెందిన ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్ట్ -- 200 గ్రాముల గంజాయి స్వాధీనం

గంజాయి విక్రయదారులు, వినియోగదారులపై నిరంతర నిఘా

మహబూబాబాద్ తొర్రూరు నవంబర్ 28(నిజం చెపుతాం)గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగాన్ని అరికట్టేందుకు మహబూబాబాద్ జిల్లా పోలీసులు నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా తొర్రూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

వినియోగదారుల విచారణతో బయటపడిన విక్రేతలు

ఇటీవల గంజాయి వినియోగానికి సంబంధించి విచారణ చేపట్టిన పోలీసులు తొర్రూరుకు చెందిన అన్నందాస్ నవనీత్, రాయపురం రాజ్‌కుమార్‌లను విచారించగా, వారు ఇచ్చిన సమాచారంతో వరంగల్‌కు చెందిన పెండ్యాల అక్షయ్, హనుమకొండ చరణ్‌లను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

200 గ్రాముల గంజాయి స్వాధీనం

నిందితుల వద్ద తనిఖీ చేయగా 200 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే నిర్వహించిన డ్రగ్ పరీక్షల్లో ఇద్దరూ గంజాయి వినియోగించినట్లు పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. నిందితుల్లో పెండ్యాల అక్షయ్ గతంలో ఇనవోలు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నంబర్ 23/2025 ఎన్‌డీపీఎస్ కేసులో కూడా నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

ఎన్‌డీపీఎస్ చట్టం, బీఎన్ఎస్ సెక్షన్ 111 కింద కేసు నమోదు

ఈ ఘటనపై తొర్రూరు పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 485/2026 కింద ఎన్‌డీపీఎస్ చట్టంలోని సంబంధిత నిబంధనల ప్రకారం అక్రమంగా గంజాయి కలిగి ఉండటం, గంజాయి వినియోగానికి సంబంధించి కేసు నమోదు చేశారు. అంతేకాకుండా బీఎన్ఎస్ సెక్షన్ 111ను కూడా వర్తింపజేశారు. నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలిస్తున్నారు.



గంజాయి నిర్మూలనకు కఠిన చర్యలు

జిల్లాలో గంజాయి కొనుగోలు, విక్రయాలు, సరఫరా మరియు వినియోగానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. గంజాయి రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని తొర్రుర్ డిఎస్పీ కృష్ణ కిషోర్ కోరారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

మహాదేవపూర్ భూపాలపల్లి నవంబర్ 28 (నిజం న్యూస్) మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే అశోక్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కే అశోక్ మాట్లాడుతూ, సమానత్వం విద్యా సామాజిక న్యాయం కోసం జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మనీయమని అన్నారు. అలాగే వారి ఆశయాలు నేటి సమాజానికి స్ఫూర్తి అని కూడా కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్, చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, స్థానిక సర్పంచ్ హసీనాబానో అక్బర్ ఖాన్, వార్డు సభ్యులు హరీష్, అష్రార్ ఖురేషి, మహ్మద్, రాములు, జిల్లా క్రియదర్శి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వామన్ రావు, జగదీశ్, బుర్రి శివరాజ్, కోట సమ్మయ్య, అయిత తిరుపతి రెడ్డి, మాజీ ఉ పసర్పంచ్ మోతే సాంబయ్య, ఎం.డి. హబీబ్ ఖాన్, తలారి గట్టయ్య, మోతే సమ్మయ్య, రాజు ,కుమార్, తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



మరుగుదొడ్ల కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ



మహాదేవపూర్ భూపాలపల్లి నవంబర్ 28 (నిజం న్యూస్) మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆవరణలో సామూహిక మల విసర్జన కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ. శనివారం రోజు స్థానిక సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్, అమీన్ కచేరి, సాంబమూర్తి, మూడు లక్షల జిల్లా కలెక్టర్, గ్రామ పంచాయతీ సంయుక్త నిధులతో నిర్మించనున్న ఆరు సామూహిక మరుగుదొడ్ల పనులకు భూమి పూజ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలకు మరియు సిబ్బంది సౌకర్యార్థం నిర్మాణాన్ని చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ ,కార్యదర్శి కల్పన జిల్లా కార్యదర్శి ఆకుతోట సుధాకర్ ఏఎంసి డైరెక్టర్ ఇర్షాద్ భాయ్ పాలకవర్గ సభ్యులు అస్రార్ ఖూరేషి చిర్లవంచ చంద్రశేఖర్ గడ్డం స్వామి గారు మొహ్మద్ బిన్ అలీ కొండ పల్లి రాములు ,పూసల హరీష్ గారు స్థానిక ప్రజాప్రతినిధులు ఏ ఈ, శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవళిక, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే.

బీసీ సంఘం ఆధ్వర్యంలో పూలే వర్ధంతి వేడుకలు.

మహాదేవపూర్ భూపాలపల్లి నవంబర్ 28 (నిజం న్యూస్) అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు నాయకులు. శనివారం రోజు పూలేబ్ 136వ వర్ధంతి దినోత్సవ సందర్భంగా, మండల బీసీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళ్లు అర్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్, తో పాటు పాలకవర్గం, పిఏసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, తోపాటు పలు బిసి కుల సంఘాల బాధ్యులు హాజరై మండల కేంద్రంలోని మార్కెట్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కుల వ్యవస్థ నిర్మూలన తో పాటు మహిశోధరణకు కృషి చేయడంతో పాటు ప్రజలకు సమాన హక్కులు పొందటానికి సత్యశోధ సమాజం ఏర్పాటు చేసి నీ కుల మతాలకు అతీతంగా సామాజిక సంస్కరణ ఉద్యమాన్ని ప్రారంభించి, సమానత్వం విద్య హక్కుల పరిరక్షణ లాంటివి అందించడమే జ్యోతిరావు పూలే యొక్క లక్ష్యమని పేర్కొన్నారు, వారు అందించిన మార్గంలో నడవడమే వారికి నిజమైన నివాళి అని తెలిపారు అతిథులు. నివాళ్లు అర్పించిన వారిలో,జాతీయ బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పిడుగు బాపు యాదవ్, బీసీ సంఘం జిల్లా ఇన్చార్జ్ విజయగిరి సమ్మయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు గడ్డం స్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు మెరుగు లక్ష్మణ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ లింగాల రామయ్య, ఆకుతోట సుధాకర్, పెండ్యాల నరసింహ స్వామి, పంతకాని సమ్మయ్య, చెన్నూరు వెంకటయ్య, ఇర్షాద్, డైరెక్టర్, వెంకటయ్య, మెరుగు శేఖర్, చంద్రశేఖర్, కారంగుల బాపూరావు, మహమ్మద్ బిన్ అలీ, వామన్ రావు, అస్రార్, పూసాల హరీష్, కుమ్మరి గట్టయ్య,సమ్మయ్య, రామారావు,తో పాటు కుల సంఘాల బాధ్యులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక





నగర మేయర్ మహంకాళి స్వామి

రామగుండం నవంబర్ 28, (నిజం న్యూస్)
రామగుండంలో ఎల్ ని నో ద్వారా..ఏర్పడబోయే కరువు పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుంటున్నామని నగర మేయర్ మహంకాళి స్వామి వెల్లడించారు. తెలంగాణ క్లైమేట్ కాంక్లేవ్ 2026 కర్టెన్ రైజర్ ఈవెంట్ లో భాగంగా,హైదరాబాద్ లోని ఐ టి సి కాకతీయ హోటల్ లో శుక్రవారం నిర్వహించిన,వర్క్ షాప్ లో ఆయన పాల్గొని రాబోయే కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు రామగుండం నగర సన్నద్ధతను వివరించారు.
తక్షణ చర్యల్లో భాగంగా,భూగర్భ జలాలను పెంపొందించేందుకు జల్ సంచయ్ జన బాగీదారి పథకంలో భాగంగా,ఇంటింటా ఇంకుడు గుంతలు నిర్మించడం జరుగుతుందని అన్నారు.అలాగే నీటి వృధాను అరికట్టడానికి యుద్ద ప్రాతిపదికన లీకేజీలను మరమ్మత్తు చేయించడంతో పాటు ప్రతి నల్లా కనెక్షన్ కు ఆన్-ఆఫ్ వాల్వ్ అమర్చుకునేలా ఇంటింటా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.
దీర్ఘ కాలిక ప్రణాళికలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ త్రాగు నీటి అవసరాలు తీర్చేందుకు,ఎనిమిది ఎకరాల స్థలంలో..సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించడానికి ప్రణాళిక రూపొందించామని అన్నారు.నగరంలో ఉన్న పదమూడు ఉపరితల జలశయాలకు తోడు మరో ఎనిమిది నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు.ఎల్ ని నో నేపథ్యంలో రామగుండం నగరంలో రాబోయే వేసవి కాలంలో మరింతగా ఉష్ణోగ్రతలు పెరగనున్న నేపథ్యంలో విద్యుత్ శక్తి డిమాండ్ తగ్గించడానికి కూల్ రూఫ్ పాలసీ పై ప్రజల్లో అవగాహన పెంపొందించనున్నామని అన్నారు.
సింగరేణి బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు,ఎరువుల కర్మాగారాలతో రాష్ట్ర ప్రగతికి వెన్నెముకగా నిలుస్తున్న రామగుండం తీవ్రమైన వాతావరణ సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు.భారీ పారిశ్రామిక కార్యకలాపాల వల్ల వేడి తీవ్రత మరింత పెరుగుతోందని అన్నారు.హీట్ ప్రి వెన్షన్ పాలసీ అమలు చేయడంలో భాగంగా,అర్బన్ ఫారెస్ట్రీ అభివృద్ధి చేయడానికి స్థానిక పరిశ్రమలు సహకరించేలా ఆదేశాలు జారీ చేయాలని అన్నారు.
సోలార్ విద్యుత్ వినియోగం,కాలుష్య రహిత ఎలక్ట్రిక్ ప్రజా రవాణా,గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులలో రామగుండం నగరానికి ప్రత్యేక హరిత పెట్టుబడులు వచ్చేలా 'ఇన్వెస్ట్ తెలంగాణా గ్లోబల్ సమ్మిట్ 2026'ద్వారా చూడాలని కోరారు.
కాగా ఈ వర్క్ షాప్ లో "నీటి భద్రత,నగర వాతావరణ సవాళ్ళు,ప్రజారోగ్యం,జీవ వైవిధ్యం,అడవుల పునరుద్ధరణ, వాతావరణానుకూల వ్యవసాయం,జీవనోపాధులు, పునరుత్పాతక ఇంధన వినియోగం సర్కులర్ ఎకానమీ తదితర అంశాలపై వర్క్ షాప్ లో చర్చ జరిగిందని ఆయన వెల్లడించారు.ఈ వర్క్ షాప్ లో స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్ , పట్టణాభివృద్ధి శాఖ సెక్రెటరీ,సి డి ఎం ఎ టి కె.శ్రీదేవి,వాతావరణ శాఖ డైరెక్టర్ స్టెల్లా,అటవీశాఖ డైరెక్టర్ వినయ్ కుమార్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ రామాంజనేయులు,పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకట రెడ్డి తో పాటు,మంచిర్యాల,మహబూబ్ నగర్,నల్గొండ మేయర్ లు ధరణి మధుకర్,గుమ్మళ్ళ మమత,బుర్రి చైతన్య తదితరులు పాల్గొన్నారని మేయర్ తెలిపారు.

పోలీస్ ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లాలో 250 మంది అభ్యర్థులకు ఉచిత పోలీస్ ఉద్యోగ శిక్షణ

ఉచిత భోజనం, వసతి,స్టడీ మెటీరియల్, యూనిఫామ్‌తో నాణ్యమైన శిక్షణ

600 మందికి పైగా అభ్యర్థులతో మెగా మాక్ ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ

రామగుండం నవంబర్ 28,(నిజం న్యూస్)
(ఆదివారం)నవంబర్ 29 న జరగనున్న తెలంగాణ రాష్ట్ర పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)ప్రిలిమినరీ పరీక్షకు హాజరవుతున్న పెద్దపల్లి జిల్లా అభ్యర్థులందరికీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అభ్యర్థులందరూ పూర్తి ఆత్మవిశ్వాసంతో,ప్రశాంతంగా పరీక్ష రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని,తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో ఉద్యోగాలు పొంది ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.
నిరుద్యోగ యువతకు పోలీస్ ఉద్యోగాల సాధనలో తగిన ప్రోత్సాహం,శిక్షణ అందించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో..మొత్తం 250 మంది అభ్యర్థులకు ఉచిత పోలీస్ ఉద్యోగ శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు.వీరిలో 150 మంది పురుషులు,100 మంది మహిళా అభ్యర్థులు ఉన్నారని,సుమారు..100 రోజుల పాటు,నాలుగు నెలల వ్యవధిలో నిర్వహించిన ఈ శిక్షణలో అభ్యర్థులకు ఉచిత భోజనం,వసతి,స్టడీ మెటీరియల్‌తో పాటు యూనిఫామ్ అందించి నాణ్యమైన శిక్షణ కల్పించడం జరిగిందని పేర్కొన్నారు.
శిక్షణ అనంతరం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పురుష,మహిళా అభ్యర్థుల ప్రతిభను అంచనా వేసేందుకు మెగా మాక్ ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించగా 600 మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు.ఈ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు ప్రోత్సాహకంగా నగదు బహుమతులు కూడా అందించడం జరిగిందన్నారు.



నిరుద్యోగ యువతకు పోలీస్ ఉద్యోగాల సాధనలో అవసరమైన శిక్షణ,ప్రోత్సాహం, మౌలిక సదుపాయాలు కల్పించి వారి లక్ష్య సాధనకు తోడ్పడటమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎక్స్ ఆర్మీకి చెందిన లెంకల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులందరూ మంచి ప్రతిభ కనబరిచి,ఉత్తమ ఫలితాలు సాధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగంలో ఉద్యోగాలు పొందాలని,ప్రజలకు అంకితభావంతో సేవలందించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

తెలంగాణ క్లైమేట్ చేంజ్ కాన్‌క్లేవ్-కర్టెన్ రైజర్ కార్యక్రమం

రామగుండం నవంబర్ 28, (నిజం న్యూస్)హైదరాబాద్ లో నిర్వహించిన కర్టెన్ రైజర్ కార్యక్రమంలో, ఆర్థిక అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ రెండూ సమాంతరంగా సాగాలని నేను స్పష్టం చేశాను.నిపుణుల సూచనలు,సలహాలతో సమగ్ర వాతావరణ విధానాన్ని రూపొందిస్తూ,పెట్టుబడులు మరియు పర్యావరణ స్థిరత్వానికి సమాన ప్రాధాన్యతనిస్తాము.
కొమరం భీమ్ జల్, జంగల్,జమీన్ నినాదం స్ఫూర్తితో,కాకతీయుల నీటి సంరక్షణ వారసత్వాన్ని ఆదర్శంగా తీసుకుని,ద్వారా చెరువుల పరిరక్షణకు,మూసీ నది పునరుజ్జీవనానికి కట్టుబడి ఉన్నాము.
జల వనరులను పరిరక్షించడం,రైతుల ప్రయోజనాలను కాపాడడం,ప్రజలకు తాగునీటి భద్రత కల్పించడం లక్ష్యంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నాము.





'ఫిట్ కాప్' యాప్‌లో పోలీసుల ఆరోగ్య వివరాల నమోదు..





పోలీసు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం

ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించేందుకు ఉపయోగకరం

అడ్మిన్ డీసీపీ కె.శ్రీనివాస్

రామగుండం నవంబర్ 28, (నిజం న్యూస్)
తెలంగాణ పోలీస్ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది ఆరోగ్య పరిరక్షణను లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం,హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ మరియు ఇతర సంస్థల సహకారంతో రూపొందించిన'ఫిట్ కాప్'యాప్లో ఆరోగ్య వివరాల నమోదు,వినియోగ విధానంపై రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.
పోలీసులు విధి నిర్వహణలో ఎదుర్కొనే ఒత్తిడి,అధిక పని భారం కారణంగా తమ ఆరోగ్యంపై తగిన శ్రద్ధ చూపలేని పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని,పోలీసు సిబ్బంది శారీరక,మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచాలనే ఉద్దేశంతో డీజీపీ సీవీ ఆనంద్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.
రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో.. కమిషనరేట్ కార్యాలయంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్ నుంచి ఇద్దరు కానిస్టేబుళ్లను ఎంపిక చేసి వారికి యాప్ వినియోగంపై ప్రత్యేక శిక్షణ అందించారు.ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్య వివరాలను 'ఫిట్ కాప్'యాప్‌లో నమోదు చేసే విధానాన్ని శిక్షణలో వివరించారు.ముఖ్యంగా డయాబెటిస్,అధిక రక్తపోటు(బీపీ), బిఎంఐ,ఇప్పటికే ఉన్న ఇతర ఆరోగ్య సమస్యలు,జీవనశైలి అలవాట్లు,శారీరక వ్యాయామం,శారీరక చురుకుదనం,ధూమపానం, మద్యపానం వంటి వివరాలను యాప్‌లో నమోదు చేసే విధానంపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా అడ్మిన్ డీసీపీ మాట్లాడుతూ...,'ఫిట్ కాప్'యాప్ ద్వారా పోలీసు సిబ్బంది ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతో పాటు,ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి అవసరమైన వైద్య సలహాలు,చికిత్స అందించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు.
పోలీసు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు దోహదపడే ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని,శిక్షణ పొందిన సిబ్బంది తమ తమ పోలీస్ స్టేషన్లలోని ఇతర సిబ్బందికి కూడా'ఫిట్ కాప్'యాప్ వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు.పోలీసు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో 'ఫిట్ కాప్'ఒక ముఖ్యమైన వ్యవస్థగా మారుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో..ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, ఆర్ఐలు మల్లేశం, పెద్దన్న,ఎస్ఐ సంతోష్, ఆర్ఎస్ఐ ప్రవీణ్ కుమార్,ఐటీ కోర్ కోఆర్డినేటర్ రాము, సిబ్బంది రవి, రాజేందర్,హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలేకు బహుజన సంక్షేమ సంఘం ఘన నివాళి

శాయంపేట: నవంబర్ 28 (నిజం చెపుతాం)న్యూస్ ; హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో బహుజన సంక్షేమ సంఘం (బీఎస్ఎస్) ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 136వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మారపల్లి క్రాంతి కుమార్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా మారపల్లి క్రాంతి కుమార్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే దేశానికి దిక్సూచి వంటి మహనీయుడని, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. కులవివక్ష, అంటరానితనం, అస్పృశ్యత వంటి సామాజిక రుగ్మతలు రాజ్యమేలుతున్న కాలంలో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నిరూపించిన మహనీయుడు పూలే అని పేర్కొన్నారు.
మహిళా విద్యకు ప్రాధాన్యతనిస్తూ తన సహచరి సావిత్రిబాయి పూలేకు విద్యాబోధన చేసి, ఆమెతో కలిసి బాలికల విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. అణగారిన వర్గాల హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ, ఆత్మగౌరవం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప దార్శనికుడు పూలే అని అన్నారు.



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సైతం మహాత్మా జ్యోతిరావు పూలేను తన గురువుగా భావించారని గుర్తుచేశారు. అటువంటి మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు అరకిల్ల దేవయ్య, హనుమకొండ జిల్లా కార్యదర్శి మారపల్లి విజయ్ కుమార్, శాయంపేట మండల అధ్యక్షుడు మారపల్లి సుధాకర్, దళిత బహుజన నాయకులు పెండెల ప్రసాద్, మారపల్లి శ్రీకాంత్, నాలిక రవీందర్, గోపి, ప్రేమ్, నత్తి రమేష్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు

భీమ్లా తండా వాసుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- తండాల సమస్యల పట్ల ప్రభుత్వాలకు ఎందుకీ వివక్ష ?

- పేర్ల నాగయ్య

- సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి

నాగారం, నవంబర్. 28.నిజం చెపుతారు
నాగారం మండలం భీమ్లా తండావాసుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సి.పి.ఐ (ఎం-ఎల్)మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.ఈరోజు తండావాసులను కలిసి సమస్యలను తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ భీమ్లా తండావాసులు గత 50 సంవత్సరాల నుండి అక్కడ నివాసం ఉంటున్నారూ, కానీ వారికి కనీస రవాణా సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమైనయని ఆయన ఆవేదన చెందారు.గ్రామానికి ఎటువైపు నుండి కూడా రవాణా సౌకర్యం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. భీమ్లా తండా నుండి ఢీకొత్తపల్లి కి వెళ్లే రోడ్డు మొత్తం కూడా కంకర తోటి గుంతలమయంగా ఉండి కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా ఉందని ఆయన అన్నారు. తండా నుండి మెయిన్ రోడ్డుకు (తుంగతుర్తి నుండి నాగారం మెయిన్ రోడ్) సీసీ రోడ్డును కొంతవరకు వేసినా,సుమారు 400 మీటర్లు అలాగే వదిలేశారని అన్నారు.రోడ్లు సక్రమంగా లేనందున రవాణా సౌకర్యం లేక తండావాసులు అనేక సందర్భాలలో అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలియజేశారు.అదేవిధంగా గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ కూడా లేక వృధా నీరంతా ఇండ్లలోనే పేరుకుపోయి అపరిశుభ్ర వాతావరణంలో అనేక రకాల జబ్బులకు గురవుతున్నారని ఆయన అన్నారు. గ్రామానికి విద్యుత్ సౌకర్యం ఉన్నప్పటికీ , బజారులకు అనుకూలంగా విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో ప్రజలు కర్రలు పాతుకొని ఇండ్లలోకి విద్యుత్ సౌకర్యం కల్పించుకోవడం వలన ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన తెలియజేశారు. కావున ప్రభుత్వాలు వెంటనే స్పందించి, గ్రామానికి రోడ్డు వసతులు కల్పిస్తూ మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో నిర్మించాలని, గ్రామంలో అంతర్గత సి.సి.రోడ్లను నిర్మించాలని, ప్రతి బజారులో తగినన్ని విద్యుత్ స్తంభాలు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కమిటీ సభ్యులు మామిడి సుధాకర్, గ్రామస్తులు మాలోత్ రెడ్యానాయక్, మాలోత్ తులసి రామ్, మాలోత్ చంద్రు, మాలోత్ మోతిలాల్, మాలోత్ నీలమ్మ, రంగమ్మ, కాంతమ్మ, జాటోత్ చిలకమ్మా, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



పణిగిరి గట్టపై లక్షల వ్యయంతో నిర్మించిన కేంద్రం

విద్యార్థులు చదువులపై పర్యవేక్షణ కరువు

హుజూర్నగర్ మండలం నవంబర్ 28 నిజం చెపూతాం న్యూస్
హుజూర్నగర్ మండలం పణిగిరి రామస్వామి గట్ట వద్ద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అత్యధునిక సాంకేతిక సదుపాయాలతో నిర్మించిన అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ పరిస్థితిపై ఇప్పుడు చర్చ మొదలైంది విద్యార్థులకు నాణ్యమైన విద్య సాంకేతిక పరిజ్ఞానం అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో కొందరు విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టకుండా సెల్ ఫోన్ తో కాలం గడుపుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి విద్యార్థుల చదువులపై హాజరు తరగతుల నిర్వహణపై కళాశాల యజమాన్యం తగిన పర్యవేక్షణ చేస్తుందా విద్యార్థులు ఏం నేర్చుకుంటున్నారు వారి సమయాన్ని ఎలా వినియోగించుకుంటున్నారు అన్న ప్రశ్నలకు తలెత్తుతున్నాయి అత్యధిక భవనాలు సాంకేతిక సదుపాయాలు ఏర్పాటు చేస్తే సరిపోదు వాటిని విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత కూడా యజమానిపై ఉంది ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అడ్వాన్సుడ్ సాంకేతిక టెక్నాలజీ కేంద్రంలో పనితీరును పరిశీలించి విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానికులు కోరుకుంటున్నారు లక్షల వ్యయంతో నిర్మించిన కేంద్రం విద్యార్థులు చదువులపై కళాశాల యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తే. ప్రభుత్వం తలపెట్టిన లక్ష్యం నెరవేరుతుందా అనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి



మొక్కజొన్న పంటలపై క్షేత్రస్థాయిలో పర్యటన



పెన్ పహాడ్ నవంబర్ 28 (నిజం చెపుతాం న్యూస్): మండల పరిధిలోని
అనాజిపురం గ్రామంలో మొక్కజొన్న పంటలపై క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా రైతుల పొలాలను సందర్శించి మొక్కజొన్న, పత్తి తదితర పంటల ప్రస్తుత పరిస్థితులను పరిశీలించడం జరిగింది.
ప్రస్తుతం మొక్కజొన్న పంటలో కాండం తొలిచే పురుగు (మొగి పురుగు) ఉధృతి అధికంగా ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు సరైన సస్యరక్షణ మందులను గుళికలను ఎకరాకు 4 కిలోల చొప్పున ఎంపిక చేసుకొని, మొక్క సుడిలో మందు పడే విధంగా పిచికారీ చేయాలని సూచించడం జరిగింది. దీనివల్ల మొగి పురుగును సమర్థవంతంగా నివారించవచ్చని వివరించడం జరిగింది.
అలాగే మొక్కజొన్న పంటలో కలుపు మొక్కల ఉధృతిని బట్టి సిఫారసు చేసిన టెంబోట్రియాన్ లేదా మీసోట్రియాన్ కలుపు నివారణ మందులను తగిన సూచనల మేరకు ఉపయోగించి కలుపును సమర్థవంతంగా నియంత్రించుకోవాలని, తద్వారా మంచి దిగుబడులు పొందవచ్చని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.
పంట కోత అనంతరం వరి పంట అవశేషాలను కాల్చకుండా, యంత్రాల సహాయంతో చిన్న చిన్న ముక్కలుగా చేసి నేలలో కలియదున్నాలని సూచించారు. అలాగే డీకంపోజర్‌ను ఉపయోగించడం ద్వారా పంట అవశేషాలు త్వరగా కుళ్లిపోయేలా చేసి నేల సారాన్నిపెంపొందించుకోవచ్చని రైతులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారి బి. అనిల్ కుమార్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రైతు చిన్నబాబు పొలాన్ని సందర్శించి మొక్కజొన్న, చేపల చెరువు, పత్తి తదితర పంటల పరిస్థితులను పరిశీలించి రైతులకు అవసరమైన వ్యవసాయ సలహాలు, సూచనలు అందించడం జరిగింది.

డంప్ యార్డు ఎత్తివేతకై 7వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు

-- ఎం.పి. ఈటల రాజేందర్, అధికార కాంగ్రెస్ డిసిసి ప్రెసిడెంట్ తో పాటు నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులు అండగా నిలబడాలి.

-- డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి విజ్ఞప్తి.

-- ఐ.ఎఫ్.టి.యు. పి. శివబాబు, ఏ.ఐ.ఎఫ్.టి.యు. వై. మల్లేష్, జర్నలిస్ట్ కొన్నె వేణు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం



జవహర్ నగర్ నవంబర్28(నిజం న్యూస్)
జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత కోసం నవంబర్-22 నుండి పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నేటికి 7వ రోజు పూర్తి చేసుకున్నాయి.
కీసర సర్కిల్, జవహర్ నగర్ జీహెచ్ఎంసీ, చెన్నాపురం క్రాస్ రోడ్డులో జరుగుతున్న ఈ రిలే దీక్షలు కమిటీ కోశాధికారి, ఐ.ఎఫ్.టి.యు. పి. శివబాబు, కో-కన్వీనర్ ఏ.ఐ.ఎఫ్.టి.యు. వై. మల్లేష్, జర్నలిస్ట్ కొన్నె వేణు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేతకై పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలు ఇకమీదట కూడా కొనసాగే దీక్షలకు సంఘీభావం తెలియజేసి, మద్దతు ప్రకటించి, భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు.
ఇప్పటి వరకు ప్రజా ప్రతినిధులలో స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాత్రమే దీక్షా శిబిరానికి హాజరై, బాధిత ప్రజలకు సంఘీభావం తెలిపి అండగా నిలబడ్డారని గుర్తుచేశారు. ఆ ఎమ్మెల్యేకు పోరాట కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. కానీ, ఈ ప్రాంత బాధితుల ఆకాంక్ష మేరకు మేడ్చల్ ఎం.పి. ఈటల రాజేందర్, అధికార పార్టీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కూడా దీక్షా శిబిరానికి విచ్చేసి మద్దతు తెలపాలని కోరారు.
ఎం.పి., డిసిసి ప్రెసిడెంట్ తమ జెండాలు, పార్టీలకు అతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి, డంపింగ్ యార్డు ఎత్తివేత కోసం తగిన చర్యలు చేపట్టేలా కలిసి పని చేయాలని యార్డు ప్రభావిత ప్రాంతాల ప్రజలందరూ కోరుకుంటున్నారని తెలియజేశారు. ఇది ఏ ఒక్క పార్టీ సమస్య కాదని, ఇది 40 లక్షల మంది బతుకు సమస్యగా చూడాలని కోరారు.
ఈ పోరాటంలో ఒక కోటి యాభై లక్షల మంది ప్రజలకు ప్రజా ప్రతినిధులుగా కొనసాగుతున్న వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో పాటు, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్య భద్రత, పర్యావరణ పరిరక్షణ, జీవించే హక్కులో భాగంగా గుర్తించి, రాంకీ చెత్త డంపింగ్ యార్డు తొలగింపుకు సహకరించాలని కోరారు.

దీక్షకు సంఘీభావం తెలియజేసిన వారిలో:

టియుజేఏసి బాన్సువాడ రాజు, బిఎస్పీ బిర్రు యాకస్వామి, ఆప్ పార్టీ హేమ సుదర్శన్ జిల్లోజు, ఏ.బాబులాల్ పవర్, బీసీ నేత వడ్డెర నర్సన్న, టియుసిఐ వి. ప్రవీణ్, పిఓడబ్ల్యూ జయసుధ, డి.స్వరూప, బహుజనసత్త బండకింది సింగరయ్య గౌడ్ తదితరులు దీక్షలకు హాజరై సంఘీభావం తెలియజేస్తూ ప్రసంగించారు.
నాలుగు మండలాల పరిధిలోని ప్రభుత్వ అధికారులు, పోలీసులు, ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులు, కుల సంఘాలు, మాజీ కార్పొరేటర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు అందరూ దీక్షా శిబిరానికి వచ్చి, తమ సామాజిక బాధ్యతలో భాగంగా సంఘీభావం తెలియజేయాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. మీరు వేసే ఒక్క అడుగు, పోరాటానికి, బాధిత ప్రజలకు కొండంత ధైర్యాన్ని ఇస్తుందని గుర్తుచేశారు. ఆలోచనాపరులను, విద్యావేత్తలను, మేధావులను, సామాన్య ప్రజలను అందరినీ డంప్ యార్డు సమస్యపై పోరాట బాట పట్టించి, ప్రతి ఇంటికి ఈ సమస్యను తీసుకెళ్లే దాకా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.

దీక్షలో పూలమాలలు ధరించి పాల్గొన్న నేతలు:

టియుజేఏసి కళ్ళెపు నర్సయ్య, వేముల యాదగిరి, కనకం ఆంజినేయులు, సిపిఐ దర్శనం యాదగిరి, తెలంగాణ రైతుకూలి సంఘం జి. వెంకటేశ్వర్లు, సిపిఐ బి. అనసూయ, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఎస్. కనకమ్మ, సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఎస్. స్వరూప, ఆప్ పార్టీ మహ్మద్ మొయినుద్దీన్ తదితరులు పూలమాలలు ధరించి, పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అంటే మానవ మనుగడను కాపాడుకోవడమేనని అన్నారు. డంపింగ్ యార్డు ఎత్తివేత ఇక ఆలస్యం చేస్తే కుదరదని, ప్రజల సహనాన్ని పరీక్షకు పెట్టకుండా, ప్రభుత్వాలు వెంటనే కదలాలని అన్నారు. డంపింగ్ యార్డు ఎత్తివేసే వరకు, బాధిత ప్రజలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని ఉదయం నుండి సాయంత్రం దీక్ష ముగిసే వరకు నిరసనలో ఉన్నవారు స్పష్టం చేశారు.

గోల్కొండ సర్కిల్ లో పుట్ పాత్ ల అక్రమణల కూల్చివేతలు





- టోలిచౌకి చౌరస్తా నుంచి 7 టూమ్స్ వరకు కబ్జాల తొలగింపు...

గండిపేట్, నవంబర్ 28 (నిజం చెపుతాం): జిహెచ్ఎంసి గోల్కొండ జోన్ పరిధిలోని గోల్కొండ సర్కిల్ లో పుట్ పాత్ ల కబ్జాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా ఝుళిపించారు. శనివారం విజిలెన్స్ , స్థానిక పోలీసుల సహకారంతో పుట్ పాత్ లను అక్రమించి కబ్జాలు చేసిన ప్రాంతాలను గుర్తించి, అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కబ్జాలతో రోడ్లు ఇరుకుగా మారి ప్రయాణీకులకు పాదచారులకు సమస్యాత్మకంగా మారిన టోలిచౌకి నుండి 7 టూమ్స్ వరకు వెలిసిన పుట్ పాత్ అక్రమణలను సిబ్బంది జెసిబిలతో కూల్చివేశారు.
ఈ కూల్చివేతలలో గోల్కొండ జోనల్ సిటీ ప్లానర్ బాలానందస్వామి ఆధ్వర్యంలో జరిగిన కూల్చివేతలలో ఎసిపి స్వామి నాయక్, సెక్షన్ ఆఫీసర్ ప్రకాష్ లతో పాటు సిబ్బంది స్థానిక పోలీసులు పాల్గొన్నారు. అయితే గోల్కొండ లోని గోల్ఫ్ క్లబ్ లో సమావేశానికి రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కోసం ఈ కూల్చివేతలు చేపడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మెహిదీపట్నం నుంచి టోలిచౌకి వరకు, లంగర్ హౌస్ లో పూర్తిగా ఫుట్ పాత్ లు కబ్జాకు గురయ్యాయని, దీంతో నిత్యం ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడుతుందని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులతో పాటు ట్రాఫిక్ ఉన్నతాధికారులు గ్రహించి వెంటనే ఫుట్ పాతులను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు, పాదాచారులు కోరుతున్నారు.

పేద పిల్లలకు ఉచిత విద్యతో పాటు ఒక పూట భోజనం అందిస్తున్న గో ఇండియా ట్రస్ట్

ప్రతి రోజు చిన్నారులకు విద్య, భోజన సదుపాయం



జవహర్ నగర్ నవంబర్ 28(నిజం చెబుతాం న్యూస్)
జయశంకర్ నగర్ కాలనీ: పేదరికం కారణంగా ఏ ఒక్క చిన్నారి కూడా చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో గో ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో గబ్బిలాలపేట ప్రాంతంలో సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నారు.
ఈ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలకు ఉచిత విద్యను అందించడంతో పాటు ప్రతిరోజూ ఒక పూట ఉచిత భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నారు. ప్రస్తుతం దాదాపు 80 నుంచి 100 మంది పిల్లలు ప్రతిరోజూ ఈ కేంద్రానికి వచ్చి చదువుకుంటూ, భోజనం చేస్తున్నారు.
పిల్లలకు కేవలం చదువు మాత్రమే కాకుండా, మంచి నడవడిక, క్రమశిక్షణ, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.
పేదరికం వల్ల పిల్లల భవిష్యత్తు ఆగిపోకూడదని, ప్రతి చిన్నారికి విద్యతో పాటు పోషకాహారం అందాలనే ఆశయంతో గో ఇండియా ట్రస్ట్ ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది.
సమాజంలో వెనుకబడిన పిల్లలకు విద్యా అవకాశాలు కల్పిస్తూ, వారి జీవితాల్లో ఆశాజ్యోతిని వెలిగించడమే ఈ సంస్థ లక్ష్యంగా ముందుకు సాగుతోంది.
విద్యతోనే అభివృద్ధి -- ప్రతి చిన్నారికి మంచి భవిష్యత్తు కల్పించడమే మా ఆశయం.

మానవత్వాన్ని చాటుకున్న సర్పంచ్ బీస కవితా కరుణాకర్ రెడ్డి

కేశంపేట నవంబర్ 28 (నిజం చెపుతాం)
ఆపదలో ఉన్న పేద కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామ సర్పంచ్ బీస కవితా కరుణాకర్ రెడ్డి. గ్రామానికి చెందిన భాష మౌని నర్సింహులు అనారోగ్యంతో మంచానికే పరిమితం కాగా, ఆయన కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించి సర్పంచ్ మానవతా దృక్పథంతో ఆదుకున్నారు.
నర్సింహులుకు సుమారు ఏడు సంవత్సరాల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో అప్పటి నుంచి మంచానికే పరిమితమయ్యారు. ఆయన భార్య కళమ్మ కుటుంబ పోషణ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న సర్పంచ్ కవితా కరుణాకర్ రెడ్డి శనివారం బాధిత కుటుంబానికి రూ.7 వేల నగదు, 50 కిలోల బియ్యం అందజేశారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇటీవల వితంతు, వికలాంగ, చేనేత, గీత కార్మికులకు నూతన పింఛన్ల మంజూరు చేసినప్పటికీ కొన్ని అనివార్య కారణాల వల్ల నర్సింహులుకు పింఛన్ మంజూరు కాలేదన్నారు. మూడు, నాలుగు నెలల్లోపు పింఛన్ మంజూరు కానిపక్షంలో ప్రతి నెలా రూ.2000 వేల చొప్పున తన సొంత నిధుల నుంచి అందజేస్తానని బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు.
గ్రామంలోని పేదలు ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం తనకు ఎంతో సంతృప్తినిస్తుందని తెలిపారు.
ప్రజాప్రతినిధులు కేవలం పదవులకే పరిమితం కాకుండా కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవాలనే దృక్పథంతో సర్పంచ్ చేసిన సహాయాన్ని గ్రామస్తులు అభినందించారు.
ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కందెన సంతోష శివయ్య, నాగిళ్ల ప్రేమలత యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, నాయకులు గుత్తి శేఖర్, ఆలూరు శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, సుభాన్ రెడ్డి, శంబుల శేఖర్, గోపే్మ కృష్ణయ్య, భాష మౌని సాయన్న, బత్తుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆధ్యాత్మికతతోనే మనిషికి నిజమైన గౌరవం.. సేవా గుణమే జీవితానికి సార్థకత

జానంపేట శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ పవిత్రోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



షాద్ నగర్ నవంబర్ 28 (నిజం చెపుతాం); మనిషి జీవితంలో ఎంతటి ఉన్నత స్థానానికి చేరుకున్నప్పటికీ అహంకారానికి తావివ్వకుండా వినయంతో జీవిస్తూ సమాజానికి తన వంతు సేవ చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. భక్తి, ధర్మం, సేవాభావం మనిషికి నిజమైన గౌరవాన్ని తీసుకొస్తాయని పేర్కొన్నారు. జానంపేటలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన పవిత్రోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై భక్తులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలు, భక్తులు ఐక్యంగా పాల్గొనడం ఆధ్యాత్మిక ఐక్యతకు నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని, అసంపూర్తిగా ఉన్న రాతి మండపాన్ని భక్తుల సహకారంతో పూర్తి చేసి భోజనశాలగా తీర్చిదిద్దడం ప్రశంసనీయమని అన్నారు.

బక్కని నర్సింలు సేవలు ఆదర్శనీయం

మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల చూపుతున్న ఆసక్తి, భక్తి, సమాజం పట్ల ఆయనకున్న బాధ్యతాభావాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆయన అనుభవం నుంచి వెలువడే మంచి ఆలోచనలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నాయకత్వం వహించడం అభినందనీయమని తెలిపారు.

ధర్మమే మనిషికి శాశ్వత మార్గం

నేటి సమాజంలో స్వార్థం, అక్రమాలకు దూరంగా ఉంటూ నైతిక విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. సంపద, పదవులు, హోదాలు శాశ్వతం కావని, మనిషి చేసిన మంచి పనులు, సమాజానికి అందించిన సేవలే చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. భగవంతుని అనుగ్రహం పొందాలంటే సత్యం, ధర్మం, వినయం అనే మార్గాలను అనుసరించాలని హితవు పలికారు.కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, జానంపేట శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలు, భక్తులను అభినందించారు.

సీజ్ చేసిన బియ్యం బహిరంగ వేలం



నాగిరెడ్డిపేట్ నవంబర్ 28 (నిజం చెపుతాం): తేదీ 18.08.2026 నాడు అధికారులు స్వాధీనం చేసుకున్న 44 బస్తాల బియ్యం మొత్తం 14.5 క్వింటాళ్లను బహిరంగ వేలం ద్వారా విక్రయించేందుకు నిర్ణయించడమైనదని ఎమ్మార్వో వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో వెంకటరెడ్డి మాట్లాడుతూ సదరు బియ్యానికి క్వింటాలుకు రూ. 2,500/- చొప్పున మొత్తం 14.5 క్వింటాళ్లకు రూ. 36,250/- కనీస వేలం ధరగా నిర్ణయించబడినది. కావున ఆసక్తిగల లైసెన్స్ కలిగిన వ్యాపారులు ట్రేడింగ్ సంస్థలు మరియు రైస్ మిల్లర్లు తేదీ 27.11.2026 నుండి 04.12.2026 వరకు ఎల్లారెడ్డి పట్టణంలోని ఎంఎల్ఎస్ పాయింట్ ఎల్లారెడ్డికి వెళ్లి వేలం వేయనున్న బియ్యాన్ని ప్రత్యక్షంగా పరిశీలించుకోవచ్చును. అనంతరం తేదీ 05.12.2026 నాడు మధ్యాహ్నం 12 గంటలకు తాసిల్దార్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడును. వేలంలో పాల్గొన్నదలచిన అర్హత గల వ్యాపారులు సంస్థలు మరియు రైస్ మిల్లర్లు రూ. 10,000/- సెక్యూరిటీ డిపాజిట్ను డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించి వేలంలో పాల్గొనవలసిందిగా ఎమ్మార్వో వెంకట్ రెడ్డి తెలిపారు

మాసానిపల్లి గ్రామంలో గ్రామ సభ

నాగిరెడ్డిపేట్ నవంబర్ 28 (నిజం చెపుతాం): నాగిరెడ్డి పేట మండలంలోని మాసంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ సునంద కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఆదాయ వ్యాయాల గురించి చదివి వినిపించారు. పోచారం ప్రధాన కాలువ నుండి డిస్ట్రిబ్యూటర్ 33 పంట పొలాలకు వెళ్లే కాలువ చెత్త చెదారంతో నిండిపోయి నీటి ప్రవాహం సరిగ్గా వెళ్లడం లేదని ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా డిస్ట్రిబ్యూటర్ 33 కాలువలో పూడిక తీత పనులు చేపట్టాలని తీర్మానించారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా చేసుకోవాలని ఇందిరమ్మ కుటుంబ జీవ భీమ చేసుకుంటే 5 లక్షలు బీమా వర్తిస్తుందని ఇంటి పన్ను నీటి బిల్లు కట్టాలని ఉపాధి పనులకు ప్రతి ఒక్కరు హాజరు



కావాలని ఇంకుడు గుంతలు ఫామ్ ఫండ్ పనులు గ్రామ సభలో తీర్మానించినట్లు గ్రామ సర్పంచ్. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సునంద కిషన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుభాష్ రెడ్డి, ఉపసర్పంచ్ దుర్గవ్వ, కారోబార్ బైండ్ల నర్సింలు, పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

మహిళల పక్షాన నిలబడతారా
లేక మహిళా వ్యతిరేకులుగా మిగిలిపోతారా

మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు

నిజం చెపుతాం, (దుబ్బాక) సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 28. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం, అక్బర్ పేట భూంపల్లి మండలం గ్రామాలలో, అక్బర్ పేట, రామక్కపేట, గోసన్ పల్లి, పెద్ద చీకోడ్, హాసన్ మీరాపూర్, అప్పనపల్లి, గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ఆయన మాట్లాడుతూ 2029 నాటికి మహిళా రిజర్వేషన్ బిల్లును అమలులోకి తీసుకురావడానికి భారత ప్రభుత్వం సిద్ధమవుతోందని, స్పీకర్ అనుమతితో పార్లమెంట్ సమావేశాలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియతో నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు.

మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లులకు ఎటువంటి ఆటంకాలు కలిగించకుండా ఆమోదం పొందేలా సహకరించాలని ఇతర పార్టీల ఇండియా కూటమి ఎంపీలను కోరారు.

బిల్లుకు మద్దతు ఇచ్చి మాతృమూర్తుల అభిమానం పొందుతారా, లేక వ్యతిరేకించి కన్నతల్లికి ద్రోహం చేస్తారా అనేది ఎంపీలు ఆలోచించుకోవాలని వ్యాఖ్యానించారు.

బిల్లుకు మద్దతు ఇస్తే చరిత్రలో నిలిచిపోతారని, వ్యతిరేకిస్తే చరిత్రహీనులుగా మిగిలిపోతారని అన్నారు.

మోడీ ఉంటే అసాధ్యం అనేది లేదని, గతంలో సాధ్యం కాదనుకున్న అనేక బిల్లులను సాధ్యం చేశామని చెప్పారు. గత ఏప్రిల్‌లో బిల్లును వ్యతిరేకించిన పార్టీలు పునరాలోచించి, దేశంలోని సగం జనాభా అయిన మహిళల ప్రయోజనాల కోసం బేషరతుగా మద్దతు



ఇవ్వాలని కోరారు.

గతంలో బిల్లును వ్యతిరేకించిన పార్టీల తీరును ప్రజలు చూశారని, మోడీ క్రెడిట్ ప్రతిపక్షాలకు ఇస్తానన్నా సద్వినియోగం చేసుకోలేదని అన్నారు. ఎట్లా గెలుస్తారు, వ్యూహమేంది, నెంబర్లు ఏంది" అంటూ ప్రశ్నిస్తూ, 24 గంటల తర్వాత ఎవరు ఏంటో "పాలు ఏంది, నీళ్లు ఏంది, కాకులు ఏంది, హంసలు ఏంది" దేశమంతా చూస్తుందని వ్యాఖ్యానించారు.

ఆ గట్టునుంటారా ఈ గట్టునుంటారా" అనే పాటను ప్రస్తావిస్తూ, మహిళల పక్షాన నిలబడతారా లేక మహిళా వ్యతిరేకులుగా మిగిలిపోతారా అని ప్రశ్నించారు. మహిళా నాయకత్వంలో సమావేశాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ కూడా ఒక మాతృమూర్తిగా బిల్లుకు బేషరతుగా మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతి

నిజం చెపుతాం, (సిద్దిపేట) సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 28. మహాత్మా జ్యోతిరావు ఫూలే 136వ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట పట్టణ కేంద్రంలో బస్టాండ్ ఆవరణం లో మహాత్మ జ్యోతిరావు ఫూలే విగ్రహానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. జేఏసీ సిద్దిపేట పట్టణ అధ్యక్షులు అంబటి రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఫూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు ఫూలే సమాజంలో అసమానతలను తొలగించేందుకు ఎన్నో ఉద్యమాలు చేపట్టారని, విద్య, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన చేసిన సంఘ సంస్కరణలు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా నిలిచాయని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం, రాష్ట్ర గౌరవ నాయకులు కరికె శ్రీనివాస్, రాష్ట్ర ఆల్



ట్రైబల్ నాయకులు వనం రమేష్, సాకి ఆనంద్, జిల్లా అధ్యక్షులు తెల్జేరు శ్రీనివాస్ యాదవ్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు అబూ సాదత్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాచవరం మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రభు రాజ్ గంగపుత్ర, పట్టణ ఉపాధ్యక్షులు పయ్యావుల మహేష్, గొండ గొండవేని రాజు, సందులాపురం నర్సింలు, కార్యదర్శి చింతల యాదగిరి యాదవ్, గుడికందుల నరేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు. పలువురు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మహాత్మా జ్యోతిరావు ఫూలేకు ఘనంగా నివాళులర్పించారు.

మరకత ఆత్మలింగేశ్వరునికి ప్రత్యేక అభిషేక పూజలు

నాగిరెడ్డిపేట్ నవంబర్ 28 (నిజం చెపుతాం): నాగిరెడ్డిపేట మండలం ఆత్మకూర్ గ్రామ శివారులోని శ్రీశ్రీశ్రీ మరకత ఆత్మలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నీలకంఠం స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కార్తీకమాస పవిత్రతను పురస్కరించుకొని భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ విషయాన్ని ఆలయ కమిటీ సభ్యుడు బాల్ రెడ్డి తెలిపారు



అనాథలకు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన హెడ్ కానిస్టేబుల్ వెంకోజి

మరోసారి సేవ గుణాన్ని చాటుకున్న వెంకోజి

అనాథల. వృదుల. పేదల దేవుడు హెడ్ కానిస్టేబుల్ వెంకోజి

ఊర్కొండ 28 నిజం చెపుతాం నాగర్ కర్నూల్ జిల్లా ఉరకొండ మండలం ఈరోజు ఊరుకొండ పేట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లోచలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో నిరాశ్రయులు, వృద్ధుల పట్ల ఊరుకొండ పోలీసులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఊరుకొండపేటలోని ప్రసిద్ధ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో నివసిస్తున్న వృద్ధులకు ఊరుకొండ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వెంకోజి తన సిబ్బందితో కలిసి శనివారం దుప్పట్లను పంపిణీ చేశారు. రాత్రి వేళల్లో చలికి వణుకుతున్న వృద్ధుల ఇబ్బందులను గమనించిన హెడ్ కానిస్టేబుల్ వెంకోజి, సిబ్బందితో కలిసి ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న అనాథలు, వృద్ధులను ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారందరికీ వెచ్చని దుప్పట్లను అందజేశారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటున్న ఊరుకొండ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వెంకోజి చొరవను ఆలయ భక్తులు, స్థానిక గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు. వృద్ధుల పట్ల పోలీసులు చూపిన ఈ దాతృత్వం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో దేవాలయం సిబ్బంది. కానిస్టేబుల్ సైదులు. ఆంజనేయులు పాల్గొన్నారు



ఖమ్మం వెంకన్న ఆలయంలో
హథిరాం బావాజీ ఆశ్రమం ఏర్పాటు చేయాలి

లంబాడా సమాజ ఆధ్యాత్మిక ఆకాంక్షకు ప్రాధాన్యత ఇవ్వాలి - - గుగులోత్ హర్ష నాయక్

సింగరేణి, నవంబర్ 28(నిజం న్యూస్): ఖమ్మం జిల్లాలో నిర్మించనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు లంబాడా సమాజ ఆరాధ్య గురువు హథిరాం బావాజీ ఆశ్రమాన్ని కూడా ఏర్పాటు చేయాలని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్ కోరారు.

ఖమ్మంలో వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణం చేపట్టడం జిల్లాకు ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టతను తీసుకురానుందని, అదే ప్రాంగణంలో హథిరాం బావాజీ ఆశ్రమం ఏర్పాటు చేస్తే లంబాడా భక్తుల ఆకాంక్ష నెరవేరుతుందని పేర్కొన్నారు.

హథిరాం బావాజీ స్వామివారి భక్తి మార్గం, ఆధ్యాత్మిక జీవనం, సేవా భావం లంబాడా సమాజానికి తరతరాలుగా స్ఫూర్తినిస్తున్నాయని తెలిపారు. ఆయన పేరిట ఆశ్రమం ఏర్పాటు చేయడం ద్వారా సమాజ ఆధ్యాత్మిక సంప్రదాయాలు, సంస్కృతి, వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించవచ్చన్నారు.

ఈ విషయంపై ప్రభుత్వం, సంబంధిత దేవస్థాన అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వేంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు హథిరాం బావాజీ ఆశ్రమ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.



ఆలయం, ఆశ్రమం రెండూ నిర్మితమైతే ఖమ్మం జిల్లా ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందడంతో పాటు భక్తులకు విశేష ఆకర్షణగా నిలుస్తుందని గుగులోత్ హర్ష నాయక్ అభిప్రాయపడ్డారు.

భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న చినజీయర్ స్వామి

పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన దేవస్థానం అధికారులు

రామాలయ అభివృద్ధి, విస్తరణ పనుల పరిశీలన

భద్రాచలం: నవంబర్ 28(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి సన్నిధిలో శనివారం ఆధ్యాత్మిక సందడి నెలకొంది. త్రిదండి చినజీయర్ స్వామి భద్రాద్రి రామయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు, వైదిక సిబ్బంది సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులను చినజీయర్ స్వామి పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. రవీంద్రనాథ్ మాస్టర్ ప్లాన్ ద్వారా ఆలయ అభివృద్ధి పనుల వివరాలను చినజీయర్ స్వామికి



వివరించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ప్రణాళికలు, ఆలయ విస్తరణలో భాగంగా చేపడుతున్న నిర్మాణ పనులు, వాటి పురోగతిని వివరించారు.

భద్రాద్రి రామాలయానికి ఉన్న ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో చినజీయర్ స్వామి పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె. దామోదర్ రావు, ఏఈవో శ్రవణ్ కుమార్, పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, స్థానాచార్యులు కేఈ స్థలశాయి, ప్రధాన అర్చకులు అమరవాది విజయరాఘవన్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన యువతకు ఐటీసీ ఆధ్వర్యంలో ఉచిత వృత్తి విద్యా శిక్షణ



రేగళ్లలో జాబ్‌మేళా.. 20 మంది యువత శిక్షణకు ఆసక్తి

పినపాక: నవంబర్ 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం, గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధితో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఐటీసీ ఎంఎస్‌కే ప్రథమ్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా, వృత్తి విద్యా శిక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం రేగళ్ల గ్రామపంచాయతీలో ఐటీసీ ఎంఎస్‌కే ప్రథమ్, బయ్యారం, కరకగూడెం పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.రేగళ్లతో పాటు సమీపంలోని మరో మూడు గ్రామాలకు చెందిన సుమారు 100 కుటుంబాల ప్రజలు, ఛత్తీస్‌గఢ్ నుంచి ఇటీవల వలస వచ్చిన కుటుంబాల సభ్యులు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటీసీ ఎంఎస్‌కే ప్రథమ్ ప్రతినిధులు నిరుద్యోగ యువతకు అందిస్తున్న ఉచిత వృత్తి విద్యా కోర్సులు, శిక్షణ విధానం, భవిష్యత్తులో లభించే ఉపాధి అవకాశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా బయ్యారం సీఐ వి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన యువతకు ఉచితంగా వృత్తి విద్యా శిక్షణ అందించేందుకు ఐటీసీ యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యార్హతలతో సంబంధం లేకుండా కల్పిస్తున్న ఈ అవకాశాలను



యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ సమయంలో ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తారని, అభ్యర్థులు రెండు జతల దుస్తులు మాత్రమే తీసుకురావాలని తెలిపారు. ఎలక్ట్రీషియన్, ద్విచక్ర వాహనాల మరమ్మతులు, ప్లంబింగ్ వంటి వృత్తులకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉందని, ఆయా రంగాల్లో నైపుణ్యాలు సాధిస్తే స్థిరమైన ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. యువత నైపుణ్యాలను పెంపొందించుకొని స్వయం ఉపాధితో పాటు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కరకగూడెం ఎస్ఐ పి.వి.ఎన్. రావు మాట్లాడుతూ కార్యక్రమం ముగిసే సమయానికి సుమారు 20 మంది గిరిజన యువత శిక్షణలో చేరేందుకు ఆసక్తి చూపగా, వారి పేర్ల నమోదు ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 52 రోజుల పాటు ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు వివరించారు. శిక్షణ పూర్తయిన అనంతరం ఐటీసీ అనుబంధ సంస్థల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నియామక సహకారం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ ఎంఎస్‌కే ప్రథమ్ జిల్లా సమన్వయకర్త ఆర్. ఉప్పల్, సీనియర్ నైపుణ్య సాంకేతిక శిక్షకుడు గండూరు అజయ్ కుమార్, సీనియర్ శిక్షకుడు నరసింహారావు, ఉద్యోగ నియామకాల అధికారి బాలరాం, రేగళ్ల సర్పంచ్ బడిశా పార్వతి, వార్డు సభ్యురాలు బి. పద్మ తదితరులు పాల్గొన్నారు.

దీక్ష దివాస్ కార్యక్రమం విజయవంతం చేయండి

భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపు

-రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ

భద్రాచలం నవంబర్ 28(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:2009 నవంబర్ 29వ తారీఖున కేసీఆర్ తెలంగాణ కోసం ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొని కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో దీక్ష దివాస్ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

కావున కార్యక్రమానికి సంబంధించి రేపు అనగా 29వ తారీకు ఉదయం 10



గంటలకు కే.కే ఫంక్షన్ హాల్ నందు బిఆర్ఎస్ పార్టీ సభ నిర్వహించడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమాన్ని ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా సోదరులు అందరూ తప్పక హాజరై కార్యక్రమాన్ని కవర్ చేయవలసిందిగా కోరుచున్నాము..

భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్





డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి -- ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

భద్రాచలం నవంబర్ 28(నిజం చెపుతాంన్యూస్) భద్రాది కొత్తగూడెం జిల్లా:జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ శనివారం భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్‌ను పరిశీలించి సిబ్బంది విధుల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణకు చేపడుతున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఆవరణను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ భద్రాచలం పట్టణంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, బస్టాండ్, దేవాలయాల పరిసరాల్లో ట్రాఫిక్ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పండుగలు, పర్వదినాలు, ప్రత్యేక ఉత్సవాల సమయంలో భక్తుల రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ మళ్లింపులు, మార్గ నిర్దేశాలు, పార్కింగ్ ఏర్పాట్లపై ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని, పట్టుబడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూనే నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని, బ్లాక్‌స్పాట్స్ వాహనాలతో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయాలను వెంటనే నియంత్రించాలని ఆదేశించారు. అనంతరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ అరుణ్ కుమార్, సీఐ సట్ల రాజు, ఎస్‌హెచ్‌ఓ కేశవ, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డిసెంబర్ 7 నుంచి ప్రభుత్వ ఆసుపత్రుల కార్మికుల సమ్మె

పాల్వంచ సీహెచ్‌సీ మెడికల్ సూపరింటెండెంట్‌కు సమ్మె నోటీసు అందజేత

జిల్లా అధ్యక్షుడు సిద్దెల తిరుమలరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో సత్యనారాయణ, పాల్వంచ, నవంబర్ 28 (నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ, సూపర్వైజర్లు, బెడ్‌సైడ్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 7వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్త సమ్మెకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ) మెడికల్ సూపరింటెండెంట్ ముక్కంటేశ్వరరావు, ఆర్ఎంఓ సోమరాజు దొరకు మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ (ఎస్‌పీఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసును జిల్లా అధ్యక్షుడు సిద్దెల తిరుమలరావు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సిద్దెల తిరుమలరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సుమారు 20 వేల మంది కార్మికులు చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం కోల్పోయిన సందర్భాలు ఉన్నప్పటికీ కార్మికులకు తగిన భద్రత, గుర్తింపు, ప్రయోజనాలు అందడం లేదన్నారు.

2022లో జీవో నంబర్ 60 ప్రకారం రూ.15,600 వేతనం నిర్ణయించగా, పీఎఫ్, ఈఎస్ఐ మినహాయింపుల అనంతరం రూ.12,093 చెల్లించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ రాష్ట్రంలోని పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్మికులకు రూ.10 వేలు, రూ.10,500, రూ.11 వేలు, రూ.11,500 మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. రెండు, మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్న కార్మికులకు ఇప్పటికీ సరైన గుర్తింపు లేదని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం లేదని, పీఎఫ్, ఈఎస్ఐ చెల్లింపుల్లోనూ అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 24న డీఎంఈ డాక్టర్ రమాదేవికి రాష్ట్ర కమిటీ తరఫున సమ్మె నోటీసు అందజేసినట్లు తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పనిచేస్తున్న కార్మికులు డిసెంబర్ 7 నుంచి సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అన్ని జిల్లాల ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, జిల్లా కలెక్టర్లు, డీసీహెచ్ఎస్ అధికారులకు జిల్లా కమిటీల ద్వారా సమ్మె నోటీసులు అందజేస్తున్నట్లు వెల్లడించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు సక్రమంగా అమలు చేయాలని, ప్రమాద బీమా కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు కనకదుర్గతో పాటు ఆసుపత్రి సిబ్బంది డి. సుజాత, ఎం. రామ్, డి. పద్మ, ఈ. రమాదేవి, ఏ. కుమారి, పి. కరుణాకర్, కే. ప్రవీణ్ కుమార్, ఎం. సత్యవతి, గంగపురి, దుర్గాప్రసాద్, టి. రాము, కృష్ణ, బి. విజయ, నాగలక్ష్మి, బి. జ్యోతి, డి. సుమల, టి. స్వరూప, దినేష్, ప్రేమ్, నాగరాజు, ప్రశాంత్, గోపమ్మ, బి. ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

సమసమాజ నిర్మాణానికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయం

-- విద్యార్థులు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి: ఇన్‌చార్జి హెచ్ఎం వేణు



మణుగూరు, నవంబర్ 28 (నిజం చెపుతాం):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పీవీ కాలనీలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వేణు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తి వెలిగించి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఇన్‌చార్జి హెచ్ఎం వేణు మాట్లాడుతూ మహిళలకు, అణగారిన వర్గాలకు విద్యను అందించేందుకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. సమసమాజ నిర్మాణం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, విద్యార్థులు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకొని తమకు తోచిన విధంగా సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సీనియర్ ఉపాధ్యాయురాలు మమత మాట్లాడుతూ మహిళలు నేడు స్వేచ్ఛగా తమకు నచ్చిన రంగాల్లో రాణిస్తున్నారంటే అందుకు జ్యోతిరావు పూలే వంటి మహనీయులు చేసిన కృషి ఎంతో గొప్పదని అన్నారు. విద్యలో ఉన్నతంగా ఎదిగి దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సీనియర్ ఉపాధ్యాయులు నరసింహ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే తన రచనలు, సామాజిక సంస్కరణల ద్వారా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి ఎందరో మహనీయులకు స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సోషల్ ఉపాధ్యాయులు రాజసింహ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఉపాధ్యాయులు లలిత, సరిత, రజిత, కిరణ్మయి, షాహిద్, సురేష్, తాహెర్ పాషా, ఉపేంద్ర, కృష్ణవేణి, సుజాత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఒకే ఆశ్రమ పాఠశాలలో చదువు.. నేడు సమాజ సేవలో చెరగని ముద్ర!

ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ అసిస్టెంట్ మేనేజర్ గంగావత్ వెంకన్నకు ఆత్మీయ స్వాగతం పలికిన యంపీ నాయక్ (మాలోత్ ప్రతాప్ సింగ్)

సింగరేణి, నవంబర్ 28(నిజం న్యూస్): ఒకే గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యనభ్యసించి, నేడు వేర్వేరు రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకుని గిరిజన సమాజానికి సేవలందిస్తున్న పూర్వ విద్యార్థుల కలయిక పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. బొజ్జాయిగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుకున్న ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ అసిస్టెంట్ మేనేజర్ గంగావత్ వెంకన్న, ట్రైబల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యంపీ నాయక్ మాలోత్ ప్రతాప్ సింగ్ పూర్వ విద్యార్థులుగా కలుసుకోవడం విశేషం.

ఢిల్లీలో ఎయిర్‌పోర్ట్ అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న గంగావత్ వెంకన్న తన విద్యాభ్యాసానికి పునాది వేసిన గిరిజన విద్యా సంస్థలను, సమాజాన్ని మరువకుండా ప్రతి సంవత్సరం గిరిజన విద్యార్థులకు ఆర్థిక సహాయం, విద్యాపరమైన ప్రోత్సాహం అందిస్తున్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తూ ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడాలని ప్రోత్సహిస్తున్నారు. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలోని పలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు మార్గదర్శక సూచనలు అందించేందుకు రావడం అభినందనీయం.



ట్రైబల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యంపీ నాయక్ మాలోత్ ప్రతాప్ సింగ్ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. వారి హక్కులు, సంక్షేమ అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ, విద్య, వైద్యం, సామాజిక సేవా కార్యక్రమాల్లో తనవంతు సహకారం అందిస్తున్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్నారు.

ఒకే పాఠశాల నుంచి విద్యాబాట ప్రారంభించిన వీరిద్దరూ నేడు గిరిజన విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుండడం గర్వకారణం. వెంకన్న అందిస్తున్న విద్యా సహకారం, ప్రతాప్ సింగ్ చేస్తున్న ఉద్యోగ సంఘ సేవలు కలిసివస్తే గిరిజన సమాజ అభివృద్ధికి మరింత బలం చేకూరుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా ఢిల్లీ నుంచి విచ్చేస్తున్న ఎయిర్‌పోర్ట్ అసిస్టెంట్ మేనేజర్ గంగావత్ వెంకన్నకు యంపీ నాయక్ మాలోత్ ప్రతాప్ సింగ్ తరఫున హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నారు.

యాసంగిలో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి

రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులకు వ్యవసాయ అధికారులు సూచనలు

ఏడీఏ బి. తాతారావు, వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి డాక్టర్ కె. లక్ష్మణరావు,





మణుగూరు, నవంబర్ 28 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గుట్టమల్లారం రైతు వేదికలో శనివారం ఉదయం 9.30 గంటలకు ప్రత్యామ్నాయ ఆరుతడి పంటల సాగుపై రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు, సాగునీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని యాసంగి సీజన్‌లో వరి పంటకు బదులుగా పెసర, మినుము, జొన్న, బొబ్బర, కంది, నువ్వులు, వేరుశనగతో పాటు వివిధ రకాల కూరగాయల పంటలు సాగు చేయాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు.

ఈ సందర్భంగా ఆరుతడి పంటల సాగు విధానం, నాణ్యమైన విత్తనాల ఎంపిక, ఎరువుల యాజమాన్యం, చీడపీడల నివారణ చర్యలపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. అడవి జంతువుల నుంచి పంటలను రక్షించుకునేందుకు సౌర విద్యుత్ కంచెల వినియోగం, స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు వ్యవసాయ యంత్రాలపై అందించే రాయితీలు, వాటి దరఖాస్తు విధానాన్ని వివరించారు. అలాగే వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు వ్యవసాయ క్షేత్రాల్లో నీటి నిల్వ గుంతల (ఫామ్ పాండ్స్) నిర్మాణం, వాటికి ప్రభుత్వం అందించే రాయితీల గురించి తెలియజేశారు. నేల తయారీ నుంచి పంట కోత వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమతుల్య ఎరువుల వినియోగం, నీటి పొదుపు పద్ధతులపై రైతులకు పలు సూచనలు చేశారు. పంట రుణాల రీషెడ్యూల్‌కు అవకాశం ప్రభుత్వం పంట రుణాల రీషెడ్యూల్‌కు అవకాశం కల్పించిన నేపథ్యంలో ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు పంట రుణాలు తీసుకున్న రైతులు సంబంధిత బ్యాంకులను సంప్రదించి తమ రుణాలను రీషెడ్యూల్ చేయించుకోవాలని అధికారులు సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏడీఏ బి. తాతారావు, వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి డాక్టర్ కె. లక్ష్మణరావు, ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ నాగేశ్వరరావు, రాంబాబు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కొండ్రు మల్లేశ్, వీరయ్య, రామచంద్రు తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

గోవుల అక్రమ రవాణా వెనుక ఉన్న సూత్రధారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

బీజేపీ నాయకుడు కుంజా సంతోష్ డిమాండ్.



భద్రాచలంనవంబర్ 28,(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గోవుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకుడు కుంజా సంతోష్ పోలీసులను డిమాండ్ చేశారు. భూమాత, కన్నతల్లి రూపాలతో పాటు గోమాత రూపంలోనూ దుర్గామాతను పూజించే భారతీయ సంస్కృతిలో గోవులను హింసిస్తూ అక్రమంగా తరలించడం అత్యంత దారుణమైన చర్యగా ఆయన అభివర్ణించారు.

గత ఏడు రోజులుగా పగలు, రాత్రి నిరంతరం నిఘా ఉంచి, శనివారం ఉదయం 17 గోవులను పట్టుకోవడంలో పోలీసులకు సహకరించిన విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ), భజరంగ్ దళ్ సభ్యులు పతకమూడి లక్ష్మణ్, మేకల సిద్ధార్థ, జల్లి వెంకట్, పొదిలి శేషుకర్ణ, పులిపాటి గణేష్‌లను కుంజా సంతోష్ అభినందించారు.

చర్ల ప్రాంతం నుంచి జరుగుతున్న గోవుల అక్రమ రవాణా, ఈ వ్యవహారంలో కొందరు విలేకరులు, ప్రజాప్రతినిధుల పాత్రపై, అలాగే భద్రాచలం పరిసర ప్రాంతాల్లో గోవులను హింసిస్తూ ఎడ్లబండ్ల ద్వారా సాగిస్తున్న ఇసుక అక్రమ రవాణాపై గతంలోనే డీఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు.

ఈ అక్రమ రవాణా వ్యవహారంలో కేవలం వాహనాల డ్రైవర్లపైనే చర్యలు తీసుకోకుండా, దీని వెనుక ఉన్న అసలు సూత్రధారులను గుర్తించి పీడీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నకిలీ గ్రామపంచాయతీ ధ్రువీకరణ పత్రాల ఆధారంగా గోవుల రవాణా జరుగుతున్నట్లు ఆరోపిస్తూ, అటువంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేశారు.

భద్రాచలం పట్టణంలో స్పీడ్ లిమిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని, చెక్‌పోస్టుల వద్ద సీసీ కెమెరాల నిఘాను మరింత పటిష్టం చేయాలని సూచించారు. వాహనాల లోపల ఉన్న సరుకును పై నుంచి గుర్తించగల ఆధునిక కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని పోలీసులను కోరారు.

శ్రీరాముని పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో భారతీయ సంస్కృతికి ప్రతీకలైన గోవుల సంరక్షణకు రాజకీయ పార్టీల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తామని కుంజా సంతోష్ స్పష్టం చేశారు. అవసరమైతే గో సంరక్షణ కోసం ఉద్యమాలు చేపట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుంజా ధర్మా, ములిశెట్టి రామ్మోహన్ రావు, నిడదవోలు నాగబాబు, ములిశెట్టి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు

100 పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఆడే గజేందర్

ఇచ్చోడా, నవంబర్ 28 2026 (నిజం చెపుతాం ప్రతినిధి) జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన సందర్భంగా డిసెంబర్ 1వ తేదీన బోథ్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించనున్న నేపథ్యంలో, ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పరిశీలించారు,

ఈ సందర్భంగా డి ఎమ్ ఎచ్ ఓ ,అడిషనల్ , ఆసుపత్రి సూపరింటెండెంట్ తో కలిసి ఆసుపత్రి భవనాన్ని సందర్శించి, ప్రారంభోత్సవానికి చేపట్టాల్సిన ఏర్పాట్లు, ఇతర అవసరాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.100 పడకల ఆసుపత్రి అందుబాటులోకి రావడంతో బోథ్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవల పరంగా ఎంతో ఉపయోగకరంగా ఉండనుందని పేర్కొన్నారు ఈ సందర్భంగా డాక్టర్



మిథిలేష్ కి పి జి రేడియాలజీ విభాగంలో సిట్ వచ్చినందున వారిని ప్రత్యేకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఆయన వెంట బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్,టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్,బోథ్ మండల అధ్యక్షుడు మెరుగు భోజన్న,గడ్డం సురేందర్, చందు, యండి సద్దాం,మురళి గౌడ్,మౌలానా తదితరులు ఉన్నారు.

రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్ష

- రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ పోటీలకు జిల్లా విద్యార్థుల ఎంపిక

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 28:(నిజం చెపుతాం):

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు శనివారం ముగిశాయి. స్థానిక విన్నర్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రతిభా పరీక్షకు జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నేటి బాల మేధావులే భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో జన విజ్ఞాన వేదిక కీలక పాత్ర పోషిస్తోందని అభినందించారు. వేదిక కార్యకర్తలు ప్రజల్లో సైన్స్ పట్ల చైతన్యం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్ తన సొంత నిధులతో తెచ్చిన జ్ఞాపికలను విద్యార్థులకు బహూకరించారు. ఈ వేడుకలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు షేక్ రఫీక్, ప్రధాన కార్యదర్శి మాలావత్ బిక్షపతి నాయక్, గౌరవాధ్యక్షుడు ఆకుల సుదర్శన్, సీనియర్ కార్యకర్త కొండ రాములు, కోశాధికారి వటోలి ముత్తన్న, కమిటీ సభ్యులు బాజరెడ్డి, షేక్ నబి, శనిగారపు నాగరాజు, చెకుముకి కన్వీనర్ నారాయణ వర్మ పాల్గొన్నారు.

డిసెంబర్ 11న జరిగే రాష్ట్ర స్థాయి ప్రతిభా పరీక్షకు నాలుగు విభాగాల నుంచి విద్యార్థులు అర్హత సాధించారు.

తెలుగు మాధ్యమ విభాగంలో కొరటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన శివ, నిత్య, సాయి సహస్ర, జోయా బేగం ఎంపికయ్యారు.

ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ విభాగంలో మస్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అంకర్ సాయి, గుండేటి ఓంకార్, ద్యావతి శ్రీనిధి ప్రతిభ చాటారు.

గురుకుల విభాగంలో ముధోల్ కేజీబీవీ



పాఠశాల విద్యార్థినులు అఖిల, గీతాంజలి, ప్రసన్న విజయం సాధించారు.

ప్రైవేట్ పాఠశాల విభాగంలో బైంసా వాసవి ఉన్నత పాఠశాల విద్యార్థులు మహేంద్ర, భరత్ కుమార్, ఠాకూర్, సదన్ సింగ్ రాష్ట్ర స్థాయికి అర్హత పొందారు.

ఎంపికైన ఈ విద్యార్థులంతా రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరఫున పాల్గొంటారని జన విజ్ఞాన వేదిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ రఫీక్, మాలావత్ బిక్షపతి నాయక్ ప్రకటించారు.

బాసర ట్రిపుల్ ఐటీలో సరికొత్త పోస్టాఫీసు ప్రారంభం

- విద్యార్థులకు అందుబాటులోకి బ్యాంకింగ్, ఆధార్, పాస్‌పోర్ట్ సేవలు

(నిర్మల్ జిల్లా ప్రతినిధి)

బాసర, నవంబర్ 28:(నిజం చెపుతాం):

బాసర ఆర్‌జీయూకేటీ క్యాంపస్‌లో యువత కోసం ఆధునిక హంగులతో రూపొందించిన ఎన్-జెన్ పోస్టాఫీసు శనివారం ప్రారంభమైంది.

వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చిన్న మొత్తాల్లో పొదుపు అలవాటు





చేసుకోవాలని, అది భవిష్యత్తుకు భరోసా ఇస్తుందని సూచించారు.

ఈ కొత్త పోస్టాఫీసులో ఉత్తరాలు, పార్సిళ్లతో పాటు బ్యాంకింగ్, జీవిత బీమా, ఆధార్, పాస్‌పోర్ట్, డిజిటల్ చెల్లింపుల సేవలు లభిస్తాయని తపాలా శాఖ అధికారి ఎ. సుబ్రహ్మణ్యం తెలిపారు.

విద్యార్థులు, అధ్యాపకులు క్యాంపస్ పోస్టాఫీసు సేవలను వినియోగించుకోవాలని కోరారు.

కార్యక్రమంలో ఖైంసా తపాలా తనిఖీ అధికారి జె. దిలీప్ కుమార్, పోస్టుమాస్టర్ జి. రాధిక, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెవెన్యూ సేవల్లో వేగం పెరగాలి





- అక్రమ ఇసుక రవాణా, భూ కబ్జాలపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా స్పష్టీకరణ

నిర్మల్ జిల్లా ప్రతినిధినిర్మల్, నవంబర్ 28:(నిజం చెపుతాం):

రెవెన్యూ విభాగంలో ప్రజాసేవలను వేగవంతం చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా నిర్దేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో భూ భారతి, ప్రజావాణి, ముఖ్యమంత్రి ప్రజావాణి దరఖాస్తుల స్థితిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా పారదర్శకతతో వ్యవహరించాలని సూచించారు. దరఖాస్తులను తిరస్కరించే సందర్భాల్లో స్పష్టమైన కారణాలను నమోదు చేసి, ఆ వివరాలను బాధితులకు తప్పనిసరిగా వెల్లడించాలని తేల్చిచెప్పారు. కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలను నిర్ణీత సమయంలోగా జారీ చేయాలని ఆదేశించారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచి, సమాచారం అందిన వెంటనే క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలని స్పష్టం చేశారు. అవసరమైనచోట పోలీసుల తోడ్పాటుతో వాహనాలను సీజ్ చేసి కఠిన కేసులు పెట్టాలని సూచించారు. ప్రభుత్వ భూముల కబ్జాలను సహించేది లేదని, భూముల పునఃసర్వేను దోషరహితంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవ రావు, జిల్లా రెవెన్యూ అధికారి రాథోడ్ రమేష్, రెవెన్యూ డివిజనల్ అధికారి దేవీదాస్, ఇతర అధికారులు హాజరయ్యారు.

మత్తుపై ఉక్కుపాదం.. నిఘా నేత్రాలతో గ్రామ రక్షణ

- బెంబెరలో భారీ గంజాయి తోటల గుట్టురట్టు -
- చామన్‌పల్లిలో సీసీ కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల

నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28:(నిజం చెపుతాం):

అసాంఘిక శక్తుల ఆటకట్టించేందుకు నిర్మల్ జిల్లా పోలీసు యంత్రాంగం దూకుడు పెంచింది. ఒకవైపు గంజాయి సాగుదారుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తూనే, మరోవైపు సాంకేతిక నిఘాతో గ్రామాలకు రక్షణ కవచాన్ని నిర్మిస్తోంది. జిల్లా పోలీసు అధికారిణి జానకి షర్మిల పర్యవేక్షణలో శనివారం జిల్లాలో రెండు కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. తానూర్ మండలం బెంబెర గ్రామ శివారులోని మూడు వ్యవసాయ క్షేత్రాల్లో పత్తి పంట మాటున సాగు చేస్తున్న సుమారు 300 గంజాయి మొక్కలను ప్రత్యేక బృందాలు మెరుపు దాడిలో గుర్తించాయి. ఈ వారంలో గంజాయి సాగు బయటపడటం ఇది రెండోసారి కావడం గమనార్హం. ఖైంసా సహాయక పోలీసు అధికారి సాయి కిరణ్ నేతృత్వంలో నిర్వహించిన దిగ్బంధన తనిఖీల్లో కోసి అమ్మకానికి సిద్ధంగా ఉంచిన సరుకుతో పాటు, ఇంటి వెనుక రహస్యంగా దాచిన గంజాయిని జాగిలాల బృందం పసిగట్టి పట్టించింది. ఆదాయానికి ఆశపడి మత్తు పంటలు వేస్తే మాదకద్రవ్యాల నిరోధక చట్టం కింద కఠిన శిక్షలు తప్పవని పోలీసు ఉన్నతాధికారిణి హెచ్చరించారు.

ఇదే క్రమంలో లక్ష్మణచాంద మండలం చామన్‌పల్లిలో ప్రజా భాగస్వామ్యంతో రూ.1.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 13 నిఘా కెమెరాలు, పర్యవేక్షణ తెరను జానకి షర్మిల ప్రారంభించారు. గ్రామాల్లో దొంగతనాలు, నేరాల నియంత్రణకు ఈ నిఘా నేత్రాలు కీలక ఆధారాలుగా నిలుస్తాయని స్పష్టం చేశారు. అనంతరం







గ్రామస్థులకు అంతర్జాల మోసాలపై అవగాహన కల్పిస్తూ.. ఒకేసారి వాడే రహస్య సంకేతాలు, బ్యాంకు ఖాతా వివరాలు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో చిత్రాలను మార్చి వేధించడం, పింఛన్ల పేరుతో జరిగే వంచనల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ మోసానికి గురైతే తక్షణమే 1930 నంబరుకు, అత్యవసర సాయం కోసం 112కు సమాచారం అందించాలని కోరారు. యువత మత్తు పదార్థాలు, కల్తీ కల్లుకు దూరంగా ఉండాలని, వ్యసనాలకు బానిసైన వారికి పునరావాస కేంద్రంలో చికిత్స అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఉప పోలీసు అధికారులు శ్రీనివాస్, సంగీత, భవాని, వలయ రక్షణాధికారులు రవీందర్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, ఉప రక్షణాధికారులు రాకేష్, విజయ్, శ్రావణి, గోపి, సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్, ఉపసర్పంచ్ గంగారెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల మహాసభలకు కలెక్టర్, పౌర సంబంధాల అధికారికి ఆహ్వానం

- డిసెంబర్ 1న నిర్మల్ జిల్లా మూడో మహాసభల నిర్వహణకు సన్నాహాలు



నిర్మల్ జిల్లా ప్రతినిధినవంబర్ 28,:(నిజం చెపుతాం): నిర్మల్: తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ ఒకటో తేదీన నిర్వహించనున్న జిల్లా మూడో మహాసభలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్‌లను సంఘం నాయకులు ఆహ్వానించారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి మహాసభల ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం పౌర సంబంధాల అధికారిని కలిసి ఆహ్వానం పలికారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన సమస్యల పరిష్కారంతో పాటు ఐక్యతను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు నాయకులు వివరించారు. మహాసభలకు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, ఉపాధ్యక్షులు దాసరి వేణుగోపాల్, అశోక్, సామాజిక మాధ్యమ సమన్వయకర్త యోగేష్ కుమార్, సభ్యుడు బోజారెడ్డి తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర స్థాయిలో జిల్లాకు పేరు తీసుకురండి.

ఇచ్చోడా, 28 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక డైట్ కళాశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ యాజమాన్యాలకు చెందిన పాఠశాలల విద్యార్థులు ఈ పరీక్షలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా దయాకర్ వ్యవహరించగా, ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మూఢనమ్మకాలను విడనాడి, ప్రతి విషయాన్ని ప్రశ్నిస్తూ, పరిశీలిస్తూ, వాస్తవాలను శాస్త్రీయంగా అర్థం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, సృజనాత్మక ఆలోచనా శక్తిని, ప్రశ్నించే తత్వాన్ని అభివృద్ధి చేస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం శాస్త్రీయ అవగాహన కల్పిస్తూ, మూఢనమ్మకాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ (ఎచ్) ప్రకారం ప్రతి పౌరుడికి శాస్త్రీయ దృక్పథం, మానవతావాదం, ప్రశ్నించే తత్వం, సంస్కరణా భావనను పెంపొందించుకోవడం ప్రాథమిక విధిగా పేర్కొనబడిందని ఈ సందర్భంగా వివరించారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.జిల్లా స్థాయి పరీక్షలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ప్రత్యేకంగా బహుమతులు, సర్టిఫికెట్లు అందజేసి నిర్వాహకులు అభినందనలు తెలిపారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా వారిలో విజ్ఞానంపై ఆసక్తి మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు దయాకర్, ముఖ్య అతిథి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, డీఎస్ఓ ఆర్. భాస్కర్, డీసీఈబీ చైర్మన్ గజానన్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నూతుల రవీందర్ రెడ్డి, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కత్తి శ్రీధర్ బాబు, మేస్రం రాజు, కంటే నర్సయ్య,పెంటపర్తి ఊశన్న, ఎలుగుర్తి శ్రీనివాస్,ఉమాకాంత్, గంగన్న, బెడుద్కర్ సంతోష్,నాగరాజు,అత్రం సంతోష్, ప్రేమ్ కుమార్, ఉమ మహేశ్వర్ మరియు వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించడం, మూఢనమ్మకాల రహిత సమాజ నిర్మాణం, భావి శాస్త్రవేత్తలను తయారు చేయడం లక్ష్యంగా జనవిజ్ఞాన వేదిక చేపడుతున్న ఈ కార్యక్రమం ఆదర్శనీయంగా నిలిచింది.



గస్కంటి రవి కుటుంబాన్ని పరామర్శించిన ఆడే గజేందర్



ఇచ్చోడా, నవంబర్ 28 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)నేరడిగొండ మండలం గుత్పల గ్రామ మాజీ సర్పంచ్ గస్కంటి రవి ఇటీవల రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ శనివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం గస్కంటి రవి చిత్రపటానికి పూలువేసి ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు ఆయన వెంట బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు తిత్రే నారాయణ్ సింగ్, దావుల భోజన్న,గుత్పల ఉప సర్పంచ్,మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు లింగంపెల్లి సురేష్,గస్కంటి కిష్టయ్య,గొడం జుగెందర్,గంగయ్య,నాగరాజ్ ,యండి సద్దాం,మౌలానా,గాజుల అంజయ్య,రాం లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

కిష్టాపూర్‌లో ఘోర అగ్నిప్రమాదం

●పేలిన గ్యాస్ సిలిండర్,రూ.6 లక్షల ఆస్తి నష్టం

●1.80 లక్షల నగదు,బంగారం బుగ్గిపాలు

●నవోదయ పరీక్షకు వెళ్లడంతో తప్పిన పెను ముప్పు

●ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి - సర్పంచ్ వాసాల నరేష్

జన్నారం,నవంబర్ 28,(నిజం చెపుతాం న్యూస్)మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామంలో శనివారం ఉదయం ఘోర అగ్నిప్రమాదం కలకలం రేపింది.రైతు జోగు సత్యనారాయణకు చెందిన పెంకుటిల్లులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగాయి.క్షణాల్లో మంటలు ఎగిసిపడటంతో ఇంట్లోని గ్యాస్ సిలిండర్ పేలింది.దీంతో మంటలు మరింతగా వ్యాపించి ఇల్లు పూర్తిగా కాలిపోయింది.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు.అప్పటికే రూ.1.80 లక్షల నగదు,బంగారు ఆభరణాలతో పాటు సుమారు రూ.6 లక్షల ఆస్తి నష్టం





వాటిల్లింది.అయితే,కుమారుడిని నవోదయ పరీక్ష కోసం మండల కేంద్రానికి తీసుకెళ్లడంతో ఇంట్లో ఎవరూ లేరు.దీంతో పెను ప్రాణాపాయం తప్పింది.ఘటనా స్థలాన్ని పరిశీలించిన గ్రామ సర్పంచ్ వాసాల నరేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ప్రభుత్వం వెంటనే అన్ని విధాలుగా ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

మలబద్ధకం సమస్యకు ఇదే బెస్ట్!

మలబద్ధకం నివారణకు బొప్పాయి ఉత్తమమైన పండు
చిలగడదుంప, ఖప్లీ గోధుమ పిండితో మంచి ఫలితం
జీర్ణక్రియను సులభం చేసే అవిసె గింజలు, బాదం
ఫైబర్ ఉన్న ఆహారం తీసుకున్నప్పుడు నీరు తాగడం ముఖ్యం
ఇవి పోషకాహార నిపుణురాలు సోనియా నారంగ్ సూచనలు



ప్రస్తుత జీవనశైలిలో చాలా మంది ఎదుర్కొంటున్న సాధారణ సమస్య మలబద్ధకం. దీని నుంచి బయటపడటానికి సహజమైన మార్గాల కోసం చూసేవారికి ప్రముఖ పోషకాహార నిపుణురాలు సోనియా నారంగ్ కొన్ని కీలకమైన సూచనలు చేశారు. మలబద్ధకాన్ని ఎదుర్కోవడానికి ఉత్తమమైన పండు 'బొప్పాయి' అని ఆమె స్పష్టం చేశారు. బొప్పాయిలో ఉండే 'పపైన్' అనే ఎంజైమ్, ప్రొటీన్లను సులభంగా విచ్ఛిన్నం చేసి జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందని వివరించారు. ఈ మేరకు హిందూస్థాన్ టైమ్స్ ఓ కథనం వెలువరించింది.బొప్పాయితో పాటు జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరిచే మరికొన్ని ఆహార పదార్థాలను కూడా ఆమె సిఫార్సు చేశారు. వాటిలో కొన్ని:

కూరగాయ:

చిలగడదుంప. ఇందులో ఉండే అధిక ఫైబర్, నీటి శాతం మలాన్ని తేలికగా ముందుకు కదిలేలా చేస్తుంది.
పిండి: ఖప్లీ (ఎమ్మర్) గోధుమ పిండి. పొట్టుతో ఉండటం వల్ల ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది.

గింజలు:

అవిసె గింజలు. ఇవి పేగుల్లో కదలికలను సులభతరం చేస్తాయి.

నట్స్:

బాదం పప్పులు. వీటిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నీషియం జీర్ణశయ కండరాలకు విశ్రాంతినిస్తాయి.అయితే, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు తీసుకున్నప్పుడు తగినంత నీరు తాగడం చాలా ముఖ్యమని సోనియా నారంగ్ నొక్కిచెప్పారు. నీరు సరిగ్గా తీసుకోకపోతే మలబద్ధకం సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సూచనలు కేవలం సాధారణ అవగాహన కోసం మాత్రమేనని, దీర్ఘకాలంగా ఈ సమస్యతో బాధపడేవారు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలని ఆమె స్పష్టం చేశారు.

వర్షాకాలంలో ఇమ్యూనిటీ పెంచే ఆహారాలు ఇవే!

వర్షాకాలంలో రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాలపై నిపుణుల సూచనలు
విటమిన్ సి అధికంగా ఉండే నారింజ, నిమ్మ వంటి పండ్లను తినాలని సలహా
వెల్లుల్లి, అల్లం, ఆకుకూరలు ఇన్ఫెక్షన్లతో పోరాడటంలో సహాయపడతాయని వెల్లడి
తేమ వాతావరణంలో వచ్చే వ్యాధుల నుంచి ఈ ఆహారాలు రక్షణ కల్పిస్తాయని నివేదిక
వేడిగా వండిన ఆహారం తినడం, పరిశుభ్రత పాటించడం చాలా ముఖ్యమని సూచన



వర్షాకాలం ప్రారంభంతో వాతావరణంలో తేమ శాతం పెరిగి, ఇన్ఫెక్షన్లు ప్రబలే ప్రమాదం అధికమవుతుంది. ఈ సీజనల్ వ్యాధుల బారి నుంచి మనల్ని మనం రక్షించుకోవడానికి, రోగనిరోధక శక్తిని పెంపొందించే కొన్ని ప్రత్యేక ఆహారాలను రోజువారీ డైట్‌లో చేర్చుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా శరీరం సహజ రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేసుకోవచ్చని వారు పేర్కొంటున్నారు.వర్షాకాలంలో ఆరోగ్యాన్ని కాపాడే పలు ముఖ్యమైన ఆహార పదార్థాలు అందుబాటులో ఉన్నాయి. వీటిలో విటమిన్-సి పుష్కలంగా ఉండే నారింజ, నిమ్మ, ద్రాక్ష వంటి సిట్రస్ జాతి పండ్లు అగ్రస్థానంలో నిలుస్తాయి. ఇవి శరీరంలో తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచి, ఇన్ఫెక్షన్లపై పోరాడే శక్తిని అందిస్తాయి. ప్రతిరోజూ ఒక గ్లాసు గోరువెచ్చని నిమ్మరసం సేవించడం ఆరోగ్యానికి ఎంతో మేలని నిపుణులు సలహా ఇస్తున్నారు.వీటితో పాటు వెల్లుల్లి, అల్లం, ఆకుకూరలు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వెల్లుల్లిలోని 'అల్లిసిన్' అనే సమ్మేళనం అద్భుతమైన యాంటీ-బ్యాక్టీరియల్, యాంటీ-వైరల్ గుణాలను కలిగి ఉంటుంది. అల్లం జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా, గొంతు నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. పాలకూర వంటి ఆకుకూరల్లో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. అలాగే నట్స్, విత్తనాలు, తేనె వంటివి శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తూ జలుబు, దగ్గు వంటి సమస్యలను నివారిస్తాయి.వర్షాకాలంలో సాధ్యమైనంత వరకు బయటి ఆహారానికి, పచ్చి కూరగాయలకు దూరంగా ఉండి, ఇంట్లో తాజాగా వండిన వేడి ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహార నియమాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా ఈ సీజన్‌లో ఆరోగ్యంగా ఉండవచ్చని స్పష్టం చేస్తున్నారు. అయితే, ఈ సూచనలు కేవలం ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం మాత్రమేనని, ఏదైనా తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించడం తప్పనిసరి అని వైద్య నిపుణులు చెబుతున్నారు.

గుడ్లను ఫ్రిజ్‌లో పెట్టొచ్చా? సైన్స్ ఏం చెబుతోందంటే..!



ఉదయం బ్రేక్‌ఫాస్ట్ నుంచి రాత్రి భోజనం వరకు గుడ్లు చాలా మంది ఆహారంలో భాగమయ్యాయి. అయితే ఒక సందేహం మాత్రం ఎప్పుడూ ఉంటుంది.. గుడ్లను ఫ్రిజ్‌లో పెట్టాలా? లేక బయట ఉంచినా సరిపోతుందా? కొందరు ఎప్పుడూ ఫ్రిజ్‌లోనే నిల్వ చేస్తే.. మరికొందరు గది ఉష్ణోగ్రతలో ఉంచుతారు. మరి ఇందులో సరైన పద్ధతి ఏది? శాస్త్రవేత్తలు ఏమంటున్నారు?2021లో 'ఫ్రాంటియర్స్ ఇన్ మైక్రోబయాలజీ' జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. గుడ్లను 25 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో కొన్ని రోజులు ఉంచితే సాల్మొనెల్లా టైఫిమ్యూరియం అనే బ్యాక్టీరియా వేగంగా పెరిగే అవకాశం ఉంది. అదే ఫ్రిజ్‌లో నిల్వ చేస్తే ఆ బ్యాక్టీరియా పెరుగుదల గణనీయంగా తగ్గుతుంది. అంటే గుడ్ల భద్రత, తాజాగా ఉండటంలో ఉష్ణోగ్రత కీలక పాత్ర పోషిస్తుందని పరిశోధకులు చెబుతున్నారు.

కొన్ని దేశాల్లో తప్పనిసరి?

అమెరికా వంటి దేశాల్లో మార్కెట్‌లోకి వచ్చే ముందు గుడ్లను ప్రత్యేకంగా కడిగి శుభ్రం చేస్తారు. దీంతో వాటి పెంకుపై ఉండే సహజ రక్షణ పొర (క్యూటికల్) తొలగిపోతుంది. అది లేకపోవడంతో బ్యాక్టీరియా లోపలికి ప్రవేశించే ప్రమాదం పెరుగుతుంది. అందుకే అక్కడ గుడ్లను 4 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలోనే నిల్వ చేయాలని అమెరికా వ్యవసాయ శాఖ సూచిస్తోంది.

యూరప్, ఆసియా దేశాల్లో పరిస్థితి భిన్నం

యూరప్, ఆసియాలోని చాలా దేశాల్లో గుడ్లను కడగకుండా విక్రయిస్తారు. దీంతో వాటి సహజ రక్షణ పొర అలాగే ఉంటుంది. అందువల్ల సాధారణంగా ఫ్రిజ్‌లో పెట్టాల్సిన అవసరం ఉండదు. అయితే చల్లని, పొడి ప్రదేశంలోనే నిల్వ చేయాలి. భారత్ వంటి వేడి, తేమ ఎక్కువగా ఉండే దేశాల్లో మాత్రం ఫ్రిజ్‌లో ఉంచితే గుడ్లు ఎక్కువకాలం తాజాగా ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు.

బ్యాక్టీరియా పెరుగుదలను తగ్గించేది ఫ్రిజ్

ఎక్కువ ఉష్ణోగ్రతలో సాల్మొనెల్లా ఎంటెరిటిడిస్ వంటి బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది. గుడ్లను ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల ఈ పెరుగుదల మందగిస్తుంది. అయితే తరచూ ఫ్రిజ్‌లో పెట్టడం, బయటకు తీయడం మంచిది కాదు. ఇలా చేస్తే గుడ్లపై తేమ ఏర్పడి బ్యాక్టీరియా పెరిగే అవకాశాలు పెరుగుతాయి. అందుకే ఒకే ఉష్ణోగ్రతలో నిల్వ చేయడం అత్యంత ముఖ్యం.

ఇంట్లో గుడ్లను ఎలా నిల్వ చేయాలి?

సూపర్‌మార్కెట్‌లో ఫ్రిజ్‌లో ఉంచిన గుడ్లను కొనుగోలు చేస్తే ఇంటికొచ్చిన తర్వాత కూడా ఫ్రిజ్‌లోనే పెట్టాలి. వాటిని ఫ్రిజ్ డోర్‌లో కాకుండా లోపలి షెల్ఫ్‌లో అసలు కార్టన్‌తోనే ఉంచడం మంచిది. ఎందుకంటే డోర్ తరచూ తెరవడం వల్ల అక్కడ ఉష్ణోగ్రత మారుతూ ఉంటుంది.స్థానికంగా లభించే కడగని గుడ్లను చల్లని వాతావరణంలో వారం రోజుల వరకు బయట ఉంచవచ్చు. అంతకంటే ఎక్కువ రోజులు నిల్వ చేయాలంటే ఫ్రిజ్‌లో పెట్టడం మంచిది.

ఫ్రిజ్‌లో పెడితే రుచి మారుతుందా?

గుడ్లను ఫ్రిజ్‌లో ఉంచితే వాటి రుచి లేదా పోషక విలువలు మారిపోతాయనే అభిప్రాయం చాలామందిలో ఉంది. కానీ దీనికి శాస్త్రీయ ఆధారాలు లేవు. ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల గుడ్లు ఎక్కువకాలం తాజాగా ఉండటమే తప్ప వాటి రుచి లేదా పోషకాలు తగ్గవని నిపుణులు చెబుతున్నారు.

కిడ్నీలో రాళ్ల సమస్య?.. ఈ పండ్లు మీ డైట్‌లో చేర్చుకోండి!



కిడ్నీలో రాళ్ల సమస్యను ఆహార నియమాలతో తగ్గించుకోవచ్చని నిపుణుల సూచన
నిమ్మ, నారింజ వంటి సిట్రస్ పండ్లు రాళ్లు ఏర్పడకుండా నివారిస్తాయని వెల్లడి
పుచ్చకాయ వంటివి శరీరానికి నీటిని అందించి రాళ్లను కరిగిస్తాయంటున్న నిపుణులు
యాపిల్, బేరి, బొప్పాయి వంటి పండ్లు కిడ్నీ ఆరోగ్యానికి మేలు చేస్తాయని సూచన
ఈ పండ్లు కేవలం నివారణకేనని, వైద్యుడి సలహా తప్పనిసరి అని హెచ్చరిక

ప్రపంచవ్యాప్తంగా కిడ్నీలో రాళ్ల (కిడ్నీ స్టోన్స్) సమస్య పెరుగుతున్న నేపథ్యంలో జీవనశైలి, ఆహారపు అలవాట్లపై ఆరోగ్య నిపుణులు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. ముఖ్యంగా కొన్ని రకాల పండ్లను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఈ ముప్పును గణనీయంగా తగ్గించుకోవచ్చని వారు సూచిస్తున్నారు. సరైన మోతాదులో నీరు తాగడంతో పాటు కొన్ని పండ్ల వినియోగం రాళ్లు మళ్లీ మళ్లీ ఏర్పడే ప్రమాదాన్ని నివారిస్తుందని వైద్య పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి.

కిడ్నీలో రాళ్లు ఎందుకు ఏర్పడతాయి?

సాధారణంగా కిడ్నీలో రాళ్లు కాల్షియం ఆక్సలేట్ లేదా యూరిక్ యాసిడ్ వంటి ఖనిజ లవణాలు పేరుకుపోవడం వల్ల ఏర్పడతాయి. ఇవి మూత్రపిండాల్లో లేదా మూత్ర నాళాల్లో ఏర్పడి తీవ్రమైన నొప్పిని, ఇతర ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. ఈ సమస్యకు జన్యుపరమైన కారణాలు ఉన్నప్పటికీ, సరైన ఆహార నియమాలు పాటించకపోవడం, తగినంత నీరు తాగకపోవడం వంటివి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. అయితే, కొన్ని ప్రత్యేకమైన పండ్లను రోజూవారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఈ సమస్యను నియంత్రించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

సిట్రస్ పండ్ల ప్రయోజనాలు

నిమ్మ, నారింజ, బత్తాయి వంటి సిట్రస్ జాతి పండ్లు కిడ్నీలో రాళ్ల నివారణకు అద్భుతంగా పనిచేస్తాయి. వీటిలో 'సిట్రేట్' అనే రసాయనం అధికంగా ఉంటుంది. ఇది మూత్రంలోని కాల్షియంతో కలిసిపోయి, అది స్ఫటికాలుగా మారి రాళ్లుగా ఏర్పడకుండా అడ్డుకుంటుంది. అలాగే, మూత్రం జూన స్థాయిలని పెంచి రాళ్లు ఏర్పడటానికి ప్రతికూల వాతావరణాన్ని సృష్టిస్తుంది. ముఖ్యంగా రోజూ నీటిలో నిమ్మరసం కలుపుకుని తాగడం చాలా సులభమైన, ప్రభావవంతమైన మార్గమని వైద్యులు సూచిస్తున్నారు. నారింజ పండ్లలో కూడా సిట్రేట్‌తో పాటు విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అయితే, వీటిలో సహజ చక్కెరలు ఉంటాయి కాబట్టి మితంగా తీసుకోవడం మంచిది.

శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే పండ్లు

పుచ్చకాయ, కర్బూజ వంటి పండ్లలో నీటిశాతం చాలా ఎక్కువగా ఉంటుంది. వీటిని తినడం వల్ల శరీరానికి కావాల్సిన ద్రవాలు అంది, మూత్రం ఉత్పత్తి పెరుగుతుంది. తద్వారా మూత్రపిండాల్లోని ఖనిజ లవణాలు పలుచబడి, సులభంగా బయటకు వెళ్లిపోతాయి. ఇది రాళ్లు ఏర్పడే ప్రక్రియను నెమ్మదింపజేస్తుంది. ఈ పండ్లలో సోడియం శాతం కూడా తక్కువగా ఉండటం వల్ల కిడ్నీల మొత్తం పనితీరుకు మేలు జరుగుతుంది.

ఇతర మేలు చేసే పండ్లు

యాపిల్, బేరి వంటి పండ్లలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా వీటిలో 'ఆక్సలేట్' స్థాయిలు చాలా తక్కువగా ఉంటాయి. కాల్షియం ఆక్సలేట్ రాళ్లతో బాధపడేవారికి ఈ పండ్లు సురక్షితమైనవి. బొప్పాయి కూడా అధిక నీటిశాతంతో పాటు ముఖ్యమైన పోషకాలను అందిస్తుంది. ఇది కూడా కిడ్నీలకు స్నేహపూర్వకమైన ఆహారంగా పరిగణించబడుతుంది.అయితే, ఆహారంలో మార్పులు చేసుకునే ముందు ముఖ్యంగా కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారు తప్పనిసరిగా వైద్యులను సంప్రదించి వారి సలహా పాటించడం అత్యవసరం. ఈ పండ్లు కేవలం నివారణకు, ప్రమాదాన్ని తగ్గించడానికి మాత్రమేనని, ఇప్పటికే ఉన్న సమస్యకు వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదని గుర్తుంచుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్న మాట.

రాగి రోజూ తినడం మంచిదేనా? నిపుణులు చెబుతున్న నిజం ఇదే!

రాగి పోషకాలతో నిండిన ఆరోగ్యకరమైన చిరుధాన్యాల్లో ఒకటి. ఇందులో కాల్షియం, ఐరన్, ఫైబర్, మెగ్నీషియం వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఎముకలు దృఢంగా ఉండేందుకు, రక్తహీనత తగ్గించేందుకు, రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణకు ఉపయోగపడుతుంది. బరువు తగ్గాలనుకునేవారూ రాగిని ఎక్కువగా ఆహారంలో చేర్చుకుంటున్నారు.అయితే రోజూ రాగినే ప్రధాన ఆహారంగా తీసుకోవడం మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు. గోధుమలు, బియ్యం, ఇతర చిరుధాన్యాలు, పప్పులు, కూరగాయలు, పండ్లతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవడం అవసరమని చెబుతున్నారు. రాగిలో కూడా కార్బోహైడ్రేట్లు ఉండటంతో పరిమిత మోతాదులోనే తీసుకోవాలని సూచిస్తున్నారు.



నేను కష్టపడి డ్యాన్స్ చేసినా ఏఐ అనుకుంటారు: మమ్ముట్టి చమత్కారం

ప్రస్తుత డిజిటల్ యుగంలో సినీ రంగాన్ని అమితంగా ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీపై మలయాళ చిత్ర పరిశ్రమ దిగ్గజం మమ్ముట్టి తనదైన శైలిలో చమత్కరించారు. ఒకవేళ తాను ఎంతో కష్టపడి డ్యాన్స్ చేసినా, ప్రేక్షకులు దాన్ని ఏఐ సృష్టించినదిగానే భావిస్తారని ఆయన వ్యాఖ్యానించారు.'ఫెస్టివల్ ఆఫ్ ఐడియాస్' ప్రారంభ సదస్సులో కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్.. చిత్ర పరిశ్రమలోకి ఏఐ చొచ్చుకురావడంపై మమ్ముట్టిని ఒక ప్రశ్న అడిగారు. దీనికి 75 ఏళ్ల సూపర్ స్టార్ స్పందిస్తూ, "నాకు డ్యాన్స్ చేయాలని ఎప్పటి నుంచో కోరికగా ఉంది. కానీ అది నాకు చాలా కష్టమైన పని.



చిన్నప్పుడు చూడనివ్వలేదు.. ఆ చిత్రాల్ని పెద్దయ్యాక ఎంజాయ్ చేశా!



నాగచైతన్య నటిస్తున్న కొత్త చిత్రం 'వృషకర్మ'. కార్తీక్ దండు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. మీనాక్షి చౌదరికథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో సర్వ్ శ్రీవాస్తవ్, జయ్‌రామ్, కియారా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఎస్వీసీసీ, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బాపినీడు సమర్పకుడు. డిసెంబర్ 4న థియేటర్లలోకి రానున్న ఈ చిత్ర విశేషాలనున హీరోయిన్ మీనాక్షి చౌదరి విలేకరులతో సినిమా విశేషాలను పంచుకుంది. నా కొత్త సినిమాలంటే.. కార్తీతో చేస్తున్న సినిమా నా పోర్షన్ 60 శాతం పూర్తయింది. హిందీ, తమిళంలో కూడా కొన్ని సినిమాలు చేస్తున్నా. నెట్‌ఫ్లిక్స్‌లో కూడా ఒక ప్రాజెక్ట్ చేస్తున్నా. ఇక -డైరెక్టర్ కార్తిక్ 'వృషకర్మ' కథలో నాకు ఈ క్యారెక్టర్ అనుకున్నప్పుడే కొన్ని ప్రత్యేకమైన లక్షణాలను డిజైన్ చేశారు. కథ చెప్తున్నప్పుడు కార్తీక్ ఈ పాత్రకు ఉండే లక్షణాలు చెప్పినప్పుడే, నన్ను ఎందుకు ఎంపిక చేశారనేది నాకు స్పష్టత వచ్చింది. చిన్నప్పుడు ఇంట్లో హారర్ సినిమాలు చూపించేవారు కాదు. ఎందుకంటే పీడకలలు వస్తాయని. కాకపోతే పెద్దయ్యాక అలాంటి సినిమాలను చాలా ఎంజాయ్ చేశా. నాకు హారర్, థ్రిల్లర్, డిటెక్టివ్ సినిమాలంటే చాలా ఇష్టం. ఈ సినిమా అంగీకరించడానికి అది కూడా ఒక కారణం. హారర్, మిథికల్ జానర్‌లో కొన్ని సినిమాలు వచ్చినప్పటికీ ఈ చిత్రం చాలా ప్రత్యేకం. విజువలైజేషన్, ట్రీట్‌మెంట్ అద్భుతంగా ఉంటాయి.

అల్లు అరవింద్ అవార్డు సినిమాలు తీస్తున్నారు..

'ఆకాశంలో ఒక తార' చిత్ర బృందంపై దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రశంసల జల్లు కురిపించాడు. ముఖ్యంగా కథానాయిక సత్యవిక వీరవల్లి నటనను అభినందిస్తూ.. భవిష్యత్తులో ఆమె శ్రీదేవి, జయప్రద, జయసుధ వంటి దిగ్గజ నటీమణుల సరసన నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో శుక్రవారం నిర్వహించిన ఈ చిత్ర విజయోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నాడు.ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ.. కథానాయకుడు దుల్కర్ సల్మాన్‌ను 'తమ్ముడు', 'మనవాడు' అని ఆత్మీయంగా సంబోధించాడు. ఈ సినిమాను దుల్కర్ తన భుజస్కంధాలపై మోశారని, ఆయన లేకపోతే ఈ చిత్రం ఇంతటి ఉన్నత స్థాయిని అందుకునేది కాదని కొనియాడాడు.



బాక్సాఫీస్ వద్ద 'రామాయణ' వసూళ్ల ప్రభంజనం!

బాక్సాఫీస్ వద్ద పౌరాణిక దృశ్యకావ్యం 'రామాయణ' సరికొత్త చరిత్ర సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా రికార్డు వసూళ్లు సాధిస్తూ భారత సినీ చరిత్రలోనే మూడో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. 23వ రోజు నాటికి ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1,790.10 కోట్ల గ్రాస్ సాధించి.. గతంలో 'బాహుబలి 2' పేరిట ఉన్న రూ.1,788.06 కోట్ల జీవితకాల వసూళ్ల రికార్డును అధిగమించింది.నాలుగో శుక్రవారం నాడు దేశీయంగా రూ.8.45 కోట్ల నెట్, విదేశీ మార్కెట్ల నుంచి రూ.5 కోట్ల గ్రాస్ రాబట్టింది. దీంతో భారత్‌లో చిత్ర మొత్తం నెట్ వసూళ్లు రూ.1,000.55 కోట్లకు చేరుకోగా, దేశీయ గ్రాస్ రూ.1,195.10 కోట్లను తాకింది. ఐదు భాషల్లో కలిపి మొత్తం 6,584 షోలతో ఈ చిత్రం ప్రదర్శితమవుతోంది.ఇందులో అత్యధిక వాటా హిందీ వెర్షన్ నుంచే వచ్చింది. నాలుగో శుక్రవారం హిందీలో రూ.5 కోట్లు, కన్నడలో రూ.1.25 కోట్లు, తమిళంలో రూ.1.05 కోట్లు, మలయాళంలో రూ.1 కోటి, తెలుగులో రూ.15 లక్షల నెట్ కలెక్షన్లు నమోదయ్యాయి.



స్టైలిష్ లుక్‌లో కల్యాణ్ రామ్

విక్టరీ వెంకటేశ్, నందమూరి కల్యాణ్ రామ్ ప్రధాన పాత్రల్లో దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'జనవరి 12 విడుదల' పనులు శరవేగంగా సాగుతున్నాయి. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి నటుడు కల్యాణ్ రామ్ తాజాగా తన పాత్రకు డబ్బింగ్ చెప్పడం ప్రారంభించారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా, పూర్తి సరికొత్త స్టైలిష్ అవతారంలో అనిల్ రావిపూడి ఆయనను ప్రెజెంట్ చేస్తున్నట్లు చిత్ర వర్గాలు పేర్కొంటున్నాయి.



'హైకూ' (నెట్ ఫ్లిక్స్) మూవీ రివ్యూ!

ప్రేమకథలకు యూత్ నుంచి విపరీతమైన సపోర్టు లభిస్తూ ఉంటుంది. ఫీల్ గుడ్ లవ్ మూవీస్ చాలా ఫాస్టుగా సక్సెస్ దిశగా పరిగెడుతూ ఉంటాయి. కంటెంట్ ఏ మాత్రం యూత్ కి కనెక్ట్ అయినా భాషతో సంబంధం లేకుండా భారీ విజయాలను రాబడుతూ ఉంటాయి. అలాంటి ఒక రొమాంటిక్ లవ్ స్టోరీగా రూపొందిన సినిమానే 'హైకూ'. ఏగన్ .. శ్రీదేవి .. ఫెమీనా జార్జ్ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమా, అక్టోబర్ 23వ తేదీన థియేటర్లకు వచ్చింది. ఈ నెల 20వ తేదీ నుంచి ఈ సినిమా 'నెట్ ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతోంది. మనోహర్ (ఏగన్) కోయంబత్తూర్ లోని ఒక కాలేజ్ లో ఇంజనీరింగ్ చదువుతూ ఉంటాడు. ఆ సమయంలోనే అతనికి 'కొడి' (శ్రీదేవి) పరిచయమవుతుంది. ఆమె ఓ శ్రీమంతుడి కూతురు. ఆమె తండ్రికి కులం పట్టింపు ఎక్కువ. సాధ్యమైనంతవరకూ ఎవరినీ ఇంటికి కూడా రానీయడు. అలాంటి ఆయన కూతురు. 'మనో'తో ప్రేమలో పడుతుంది. ఆమె అక్కయ్యతో మాట్లాడిన మనోకి, తాను మంచి జాబ్ కొట్టకపోతే తమ ప్రేమ సక్సెస్ కాదనే విషయం అర్థమవుతుంది. దాంతో అతను చెన్నై బాట పడతాడు. మనో కెరియర్ పరంగా ఎదగడానికి ట్రై చేస్తూ ఉండగా, 'కొడి'తో దూరం పెరగడం మొదలవుతుంది. ఒకానొక సమయంలో మనో ఒంటరిగా మిగిలిపోతాడు. ఆ సమయంలోనే అతనికి 'నివేద'(ఫెమీనా జార్జ్) పరిచయమవుతుంది. తన ఆఫీస్ లోనే పనిచేస్తున్న నివేద, బాయ్ ఫ్రెండ్ 'అరుళ్'తో ఇబ్బంది పడుతుందనే విషయం మనోకి అర్థమవుతుంది. మనో కారణంగానే ఆమెకి అరుళ్ నుంచి విముక్తి కలుగుతుంది. అప్పటి నుంచి ఆమె మనోను లవ్ చేయడం మొదలుపెడుతుంది. ఈ నేపథ్యంలోనే నివేదకి ఒక విషయం అర్థమవుతుంది .. తాను ఎంతగా ఆరాధిస్తూ ఉన్నప్పటికీ అతను ఇంకా 'కొడి'ని మరిచిపోలేదని. 'కొడి' అంతగా అతనిని ఎలా ప్రభావితం చేసిందనేది ఆమెకి అర్థం కాదు. అంతగా ప్రేమించిన వ్యక్తికి 'కొడి' ఎందుకు దూరమయ్యాడో .. అందుకుగల కారణాలేవిటో తెలుసుకోవాలని నివేద భావిస్తుంది. అందుకోసం ఆమె ఏం చేస్తుంది? ఆ ప్రయత్నంలో ఆమెకి తెలిసే నిజాలేమిటి? అప్పుడు ఆమె ఏం చేస్తుంది? అనేదే కథ.



మెగాస్టార్ టైటిల్‌తో విరాట్ కర్ణ.. ఆకట్టుకుంటున్న 'రుస్తుం' గ్లింప్స్



యువ నటుడు విరాట్ కర్ణ తన తదుపరి చిత్రానికి సంబంధించిన ఆసక్తికరమైన అప్‌డేట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కనిష్క గంధం దర్శకత్వంలో ఆయన నటిస్తున్న నూతన చిత్రానికి 'రుస్తుం' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. శుక్రవారం విరాట్ పుట్టినరోజును పురస్కరించుకుని, చిత్ర నిర్మాణ సంస్థ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది.ఈ చిత్రం "మునుపెన్నడూ చూడని సరికొత్త ప్రపంచాన్ని" ఆవిష్కరిస్తుందని, "యాక్షన్, డ్రామా, అంతర్మథనం మేళవించిన కథాంశంతో" సాగుతుందని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఈ ప్రకటనపై విరాట్ కర్ణ స్పందిస్తూ.. ఈ అప్‌డేట్ తన పుట్టినరోజును మరింత ప్రత్యేకంగా మార్చిందని ఆనందం వ్యక్తం చేశాడు. ఒక అద్భుతమైన కథ, ఉత్సాహవంతులైన బృందంతో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందని ఆయన తెలిపాడు.గతంలో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా వచ్చిన 'రుస్తుం' చిత్రం ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే టైటిల్‌తో ఒక వినూత్నమైన, ఇంటెన్స్ యాక్షన్ డ్రామాను అందించాలని చిత్ర బృందం లక్ష్యంగా పెట్టుకుంది.